



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 168 | బుధవారం 30 - 7 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00


GUNTUR VOL-02 ISSUE - 168 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 30 WEDNESDAY JUIY 2025 PAGES : 8 Rs :2-00


## ఏనుగుల సంచారంపై వాట్సప్ గ్రూపుల ద్వారా అప్రమత్తం చేయాలి: పవన్ కల్యాణ్



అమరావతి: చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగు గుంపుల సంచారంపై ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళవారం సమీక్ష నిర్వహించారు. సోమవారం అర్ధరాత్రి తిరుపతి శ్రీవారి మెట్టు మార్గంలో ఏనుగులు సంచరించిన విషయం తెలిసిందే.పంప్ హౌస్ వద్ద 11 ఏనుగులు సమీపంలోని పంట పొలాలను ధ్వంసం చేశాయి. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఏనుగులు సంచరిస్తున్న ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని అధికారులకు పవన్ కల్యాణ్ సూచించారు. గ్రామస్థులతో వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసి ముందస్తు సమాచారం ఇవ్వాలని చెప్పారు. అటవీ శాఖ సిబ్బంది ఆయా గ్రామాల్లో నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. ఏనుగుల గుంపు పొలాల మీదకి రాకుండా, అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.

## ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామిగా ఉంటుందన్న మంత్రి టాన్సీ లెంగ్.. ధన్యవాదాలు తెలిపిన సీఎం చంద్రబాబు



అమరావతి: సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనలో ఉండగానే ఆ దేశ మానవవనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి టాన్సీ లెంగ్ కీలక ప్రకటన చేశారు. వివిధ రంగాల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేయడమే కాకుండా.. గత ప్రభుత్వ విధానాలను ప్రస్తావిస్తూ ఎక్స్ వేదికగా సింగపూర్ మంత్రి చేసిన ప్రకటన ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఏపీ, అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యంగా ఉండేందుకు సిద్ధంగా ఉందని ఆ దేశ ట్రేడ్ ఇండస్ట్రీ శాఖలోని మానవ వనరులు, శాస్త్రసాంకేతిక మంత్రి టాన్సీ లెంగ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబుతో జరిగిన సమావేశంపై 'ఎక్స్' (ట్విట్టర్) హ్యాండిల్ లో పోస్టు చేసిన ఆయన ఏపీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, పునరుత్పాదక ఇంధనం లాంటి రంగాలు పెట్టుబడులకు అనుకూలమని టాన్సీ లెంగ్ పేర్కొన్నారు. భారత్ లో అత్యంత వేగంగా ఎదుగుతున్న రాష్ట్రాల్లో ఒకటైన ఏపీలో ఫుడ్ ఎంపైర్, ఎవర్ వోల్ట్ లాంటి సింగపూర్ కంపెనీలు ఇప్పటికే పెట్టుబడులు, కార్యకలాపాల విస్తరణకు ఎదురుచూస్తున్నాయని తెలిపారు. అలాగే పోర్టులు, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో పెట్టుబడులతో పాటు భాగస్వామ్యాలకు ఉన్న అవకాశాలపై సీఎం చంద్రబాబుతో చర్చించినట్టు మంత్రి టాన్సీ లెంగ్ స్పష్టం చేశారు. మరోవైపు 2014-2019లో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి నాటి ప్రభుత్వంతో కలిసి పనిచేశామని గుర్తు చేశారు. మాస్టర్ ప్లాన్ రూపకల్పన, నిర్మాణ సహకారాన్ని అందించినట్టు తన ట్వీట్ లో పేర్కొన్నారు. అమరావతిలో స్టార్టప్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు సింగపూర్ కంపెనీలు స్విస్ ఛాలెంజ్ విధానంలో టెండర్ కూడా దక్కించుకున్నాయని గుర్తు చేశారు. అయితే, 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఈ సహకారం ఆగిపోయిందని అన్నారు. సింగపూర్ కన్సార్టియం కూడా అమరావతి ప్రాజెక్టు నుంచి బయటకు వచ్చేసిందని టాన్సీ లెంగ్ తన పోస్టులో పేర్కొన్నారు. మళ్లీ ఇప్పుడు చంద్రబాబుతో సమావేశమై ఏపీ అభివృద్ధిపై చర్చించినట్టు ఆయన వెల్లడించారు. సీడ్ క్యాపిటల్ విషయంలో సింగపూర్ కన్సార్టియం పనిచేయకున్నా.. ఏపీలో పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో సాంకేతిక సహకారం అందించటంతో పాటు ప్రపంచబ్యాంకు లాంటి భాగస్వాములతో కలిసి ఏపీ అభివృద్ధి ప్రణాళికల్లో కలిసి పనిచేస్తామని టాన్సీ లెంగ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం సింగపూర్ పర్యటన ఫలప్రదం కావాలని కోరుకుంటున్నట్టు సింగపూర్ మంత్రి తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.

**ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం విలువైంది: సీఎం చంద్రబాబు**

వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధమన్న సింగపూర్ మంత్రి టాన్సీ లెంగ్ ప్రకటనకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలియచేశారు. ఏపీ ప్రజల తరపున సింగపూర్ ప్రభుత్వానికి, ఆ దేశ మంత్రి టాన్సీ లెంగ్ కు 'ఎక్స్' వేదికగా సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ సుస్థిరాభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వంతో భాగస్వామిగా ఉండడానికి సింగపూర్ ప్రభుత్వం ముందుకు రావడం సంతోషదాయకమన్నారు. వివిధ రంగాల్లో ఏపీ-సింగపూర్ కలిసి పనిచేయడానికి టాన్సీ లెంగ్ తో జరిపిన చర్చలు బాటలు వేశాయని సీఎం పేర్కొన్నారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, ఉత్పాదక రంగం, రెన్యూవబుల్ ఎనర్జీ, పోర్టులు, డిజిటల్, ఇన్నోవేషన్, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో కలిసి పనిచేసేందుకు ఈ చర్చలు దోహద పడతాయన్నారు. 90వ దశకం నుంచి సింగపూర్ ప్రభుత్వంతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం చాలా విలువైందని సీఎం చంద్రబాబు తన ట్వీట్ లో పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో.. ఆధునిక మౌలిక వసతుల కల్పనలో సింగపూర్ ప్రభుత్వం నుంచి సహకారం ఆశిస్తున్నామని స్పష్టం చేశారు. ఏపీలో అద్భుతమైన ప్రజా తీర్పుతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సంకల్పం తీసుకున్నామన్నారు. స్వర్ణాంధ్ర-2047 సాధన దిశగా అడుగులు వేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో సింగపూర్ దేశ విధానాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని అన్నారు. పట్టణ, గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వేసుకున్న ప్రణాళికలకు సింగపూర్ తోడైతే ప్రజల ఆశలను నెరవేర్చగలమని సీఎం చంద్రబాబు తన ట్వీట్ లో ఆకాంక్షించారు.

## జగన్ మైండ్ గేమ్.. ప్రజలు మళ్లీ అవకాశం ఇవ్వరు: ఎంపీ కలిశెట్టి



దిల్లీ: వైకాపా హయాంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు భయపడ్డారని తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు.అప్పటి విధ్వంసం నుంచి ఏపీని బయటకు తెచ్చి రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేం దుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. దిల్లీలో సహచర ఎంపీ బైరెడ్డి శబరితో కలిసి కలిశెట్టి మీడియాతో మాట్లాడారు.కూటమి ప్రభుత్వంపై ఏడాదిగా జగన్ అండ్ కో దుష్ప్రచారాలు చేస్తున్నారని కలిశెట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. శవరాజకీయాలను ఆయన విరమించుకోవాలని హితవు పలికారు. పారిశ్రామికవేత్తలను భయభ్రాంతులకు గురిచేస్తూ జగన్ మైండ్ గేమ్ ఆడుతున్నారని.. ఆయనకు ప్రజలు ఇక అవకాశం ఇవ్వరన్నారు. సీఎం చంద్రబాబు ఆలోచనలు, ఆయన విజన్‌కు అన్నిచోట్లా ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని చెప్పారు.బైరెడ్డి శబరి మాట్లాడుతూ వైకాపా హయాంలో ఉన్న పరిశ్రమలను కూడా తరిమేశారని విమర్శించారు. జగన్ పాలనలో రైతులకు ఏం చేశారని ఆమె ప్రశ్నించారు. రైతుల కోసం డ్రిప్ ఇరిగేషన్‌కు వందశాతం సబ్సిడీ ఇస్తున్నామన్నారు. త్వరలో 'అన్నదాత సుఖీభవ' నిధులు జమ చేస్తున్నామని చెప్పారు. వైకాపా అధికారంలో ఉండగా రైతుల నుంచి బియ్యాన్ని కొనుగోలు చేసి ఆఫ్రికా దేశాలకు అక్రమంగా తరలించారని.. మద్యం కుంభకోణం కంటే ఇది భారీ స్కామ్ అని అన్నారు.

## పార్లమెంట్‌లో 'ఆపరేషన్ సిందూర్' రచ్చ..

# సహనం కోల్పోయిన అమిత్ షా



న్యూఢిల్లీ : లోక్‌సభలో 'ఆపరేషన్ సిందూర్'పై జరిగిన చర్చ తీవ్ర రచ్చకు దారితీసింది. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌ను విపక్షాలు పదేపదే అడ్డుకోవడంతో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహనం కోల్పోయారు. విపక్షాలు దేశ విదేశాంగ మంత్రిని నమ్మకుండా, విదేశీ వాదనలను నమ్ముతున్నాయని తీవ్రంగా విమర్శించారు. పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన కాల్పుల విరమణ వాదనలను జైశంకర్ ఖండించారు. మోదీ, ట్రంప్ మధ్య ఎలాంటి ఫోన్ సంభాషణ జరగలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలను విపక్షాలు అడ్డుకోవడంతో అమిత్ షా సభలో జోక్యం చేసుకొని విపక్షాలపై విరుచుకుపడ్డారు."విపక్షాలు తమ దేశ విదేశాంగ మంత్రిని నమ్మకుండా, ఇతర దేశాలపై నమ్మకం ఉంచడం ఆక్షేపణీయం. వారి పార్టీలో విదేశీ ప్రాముఖ్యతను నేను అర్థం చేసుకోగలను. కానీ దానిని ఈ సభపై రుద్దడం సరికాదు. అందుకే వారు ఈ రోజు విపక్ష బెంచీలపై ఉన్నారు. రాబోయే 20 సంవత్సరాలు వారు అక్కడే ఉంటారు" అని అమిత్ షా ఘాటుగా విమర్శించారు.విపక్షాలు అడ్డుకోవడం కొనసాగించడంతో షా మరోసారి జోక్యం చేసుకున్నారు "వారి నాయకులు మాట్లాడినప్పుడు మేం ఓపికగా విన్నాం. రేపు నేను వారు చెప్పిన అబద్ధాలను జాబితా చేస్తాను. ఇప్పుడు వారు సత్యాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. ఇంత ముఖ్యమైన అంశంపై విదేశాంగ మంత్రి మాట్లాడుతుంటే ఇలాంటి అడ్డంకులు సరైనవా?" అని ఆయన హెచ్చరించారు.

## ఆ 22 మంది చిన్నారుల బాధ్యత స్వీకరించిన రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పెద్ద మనసు చాటుకున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తతల కారణంగా అనాథలుగా మారిన 22 మంది చిన్నారుల ఆలన పాలన స్వీకరించేందుకు రాహుల్ గాంధీ ముందుకొచ్చారు. ఈ 22 మంది చిన్నారులు జమ్ము కశ్మీర్ లోని పూంఛ్ జిల్లాకు చెందినవారు. రాహుల్ గాంధీ ఇటీవల సరిహద్దు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా, పూంఛ్ ప్రాంతంలో తల్లిదండ్రులను, కుటుంబాలను కోల్పోయిన చిన్నారుల జాబితాను తనకు ఇవ్వాలని కాంగ్రెస్ శ్రేణులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో, జమ్ము కశ్మీర్ కాంగ్రెస్ చీఫ్ హమీద్ 22 మంది చిన్నారులతో కూడిన జాబితాను రూపొందించి రాహుల్ గాంధీకి అందజేశారు.ఇక ఆ చిన్నారుల బాధ్యతను రాహుల్ గాంధీయే చూసుకుంటారని, వారికి గ్రాడ్యుయేషన్ వరకు విద్య, వైద్యం, ఇతర ఖర్చులన్నీ రాహుల్ భరిస్తారని హమీద్ వివరించారు. త్వరలోనే ఈ చిన్నారులకు తొలి విడత సాయం అందజేస్తామని చెప్పారు

## గతంలో పెట్టుబడుల పేరుతో ..

# వైసీపీ నేతలు విదేశాల్లో విహార యాత్రలు చేశారు: మంత్రి స్వామి

**సింగపూర్ లో సీఎం చంద్రబాబు బృందం పర్యటన: రాష్ట్రం కోసం చంద్రబాబు, లోకేశ్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్న మంత్రి స్వామి**


**చంద్రబాబు అపోలో టైర్స్ కంపెనీ తీసుకువచ్చారని వెల్లడి : జగన్ ఐదేళ్లలో సైకిల్ ట్యూబ్ కంపెనీ కూడా తీసుకురాలేకపోయారని ఎద్దేవా**



అమరావతి: ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం సింగపూర్ పర్యటనపై స్పందించారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వ హయాంలో పెట్టుబడుల పేరుతో వైసీపీ నేతలు విదేశాల్లో విహార యాత్రలు చేశారని స్వామి విమర్శించారు. ఫారెన్ ట్రిప్పుల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేశారని అన్నారు. రాష్ట్రంలో విధ్వంస పాలన చేసి, సింగపూర్ తో ఏపీకి ఉన్న సత్సంబంధాలను దెబ్బతీశారని మండిపడ్డారు. ఇవాళ చంద్రబాబుపై ఉన్న నమ్మకంతో ఏపీకి పరిశ్రమలు క్యూ కడుతున్నాయని తెలిపారు. చంద్రబాబు రాష్ట్రానికి అపోలో టైర్స్ కంపెనీ తీసుకువచ్చారు... జగన్ తన ఐదేళ్లలో కనీసం సైకిల్ ట్యూబ్ కంపెనీ అయినా తెచ్చారా? అంటూ మంత్రి స్వామి దెప్పిపొడిచారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం... పరిశ్రమలు, పెట్టుబడులతో రాష్ట్ర యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు.

## త్వరలోనే యాప్...

# తప్పు చేసిన వారికి సినిమా చూపించడం ఖాయం: జగన్ వార్నింగ్



అమరావతి: తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ (పీఏసీ) సమావేశంలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్ ఆసక్తికర ప్రకటన చేశారు. త్వరలో పార్టీ తరపున ఒక మొబైల్ యాప్‌ను తీసుకువస్తున్నామని, ప్రభుత్వ వేధింపులు లేదా అన్యాయాలకు గురైన వారు ఈ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని ఆయన వెల్లడించారు.జగన్ మాట్లాడుతూ, "త్వరలోనే పార్టీ తరపున యాప్ విడుదలచేస్తాం. ప్రభుత్వ వేధింపులు జరిగినా, అన్యాయం జరిగినా వెంటనే ఆ యాప్‌లో వివరాలు నమోదు చేయవచ్చు. ఎవరి కారణంగా అయినా అన్యాయంగా ఇబ్బంది పడ్డా, వారిపై ఆ యాప్ లో ఫిర్యాదు చేయొచ్చు... ఆధారాలు కూడా ఆ యాప్‌లో అందించవచ్చు... ఆ ఫిర్యాదు వెంటనే మన డిజిటల్ సర్వర్‌లోకి వచ్చేస్తుంది" అని తెలిపారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు 'రెడ్‌బుక్ రాజ్యాంగం' నడుస్తోందని ఆరోపిస్తున్న నేపథ్యంలో జగన్ ఈ డిజిటల్ ఉద్యమానికి తెర లేపడం గమనార్హం. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేశ్ 'రెడ్‌బుక్' తీసుకొచ్చారని, తప్పుచేసినవారిని వదిలేది లేదని హెచ్చరించారని జగన్ గుర్తుచేశారు.తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఫిర్యాదులపై కచ్చితంగా పరిశీలన చేస్తామని జగన్ స్పష్టం చేశారు. అన్యాయానికి గురైన వారంతా ఈ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చని, ఆధారాలుగా ఉన్న వీడియోలు, పత్రాలను అప్‌లోడ్ చేయవచ్చని సూచించారు. "ఈ ఫిర్యాదులపై పరిశీలన జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయం" అని జగన్ మరోసారి హెచ్చరించారు.

# స్మార్ట్ మీటర్లు తొలగించాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ



**జగ్గయ్యపేట**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆదేశానుసారం ప్రతి ఇంటిలో దోపిడీకి ఆస్కారం కలిగించేలా ఆదాని విద్యుత్తుస్మార్ట్ మీటర్లను బిగించి ప్రజలపై భారాలు మోపుతున్నారని మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కోటా కృష్ణ అన్నారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట, సాయి నగర్ లలో మంగళవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోట కృష్ణ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం కూడా బిజెపి మాటలు విని ఇళ్లకు విద్యుత్తుస్మార్ట్ మీటర్లు బిగించారని దీంతో ప్రజలందరూ వైసీపీని సాగరంపారని, అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న మంత్రి నారా లోకేష్ విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగిస్తే తిరస్కరించాలని, పగలగొట్టాలని అన్నారని నేడు మరలా బిజెపి మాటలు విని స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నారని, స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని రద్దు చేయకుండా వాటిని కొనసాగించటం రాష్ట్ర ప్రజలను మోసం చేయటమేనని అన్నారు. విద్యుత్ బారాలను తగ్గిస్తామని గత ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారని కానీ సంవత్సరంలో 15,485 కోట్ల రూపాయలు అదనంగా సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై భారాన్ని మోపారన్నారు. స్మార్ట్ మీటర్లను బిగించడం వలన ఆటోనగర్ లోని చిన్న పరిశ్రమలు మూతపడే పరిస్థితి ఉందని, చిన్న వ్యాపారస్తులు దెబ్బతింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్ బిల్లులు ఆన్లైన్లో పంపడం వలన బిల్లులకు జవాబుదారీతనం ఉండదన్నారు. పాత మీటర్లను కొనసాగిస్తూ, పాత రీడింగ్ విధానాన్ని అమలు చేయాలని అదాని స్మార్ట్ మీటర్లు, సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, నాయకులు కోటా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య మరియు రక్తదాన శిబిరం పోస్టర్ ఆవిష్కరించిన జనసేన నాయకులు



**జగ్గయ్యపేట**

జగ్గయ్యపేట పట్టణం, విజయవాడ రోడ్డు లోని జనసేన పార్టీ కార్యాలయం ఆవరణ నందు ఆగష్టు 2వ తేదీన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను జన్మదినం పురస్కరించుకొని ఏర్పాటు జగ్గయ్యపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య మరియు రక్తదాన శిబిరం పోస్టర్ ఆవిష్కరించిన జనసేన నాయకులు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆగష్టు 2 వ తేదీన జగ్గయ్యపేట పట్టణంలోని బస్ స్టాండ్ సెంటర్ లోని ఉక్కు కళా వేదిక హాల్ నందు విజయవాడ బెస్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య మరియు రక్తదాన శిబిరం అలాగే, విజయవాడ పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరం నందు గుండె, నరాల,ఊపిరితిత్తులు,ఎముకలు మరియు జనరల్ మెడిసిన్ డాక్టర్లచే వైద్య సేవలు అందించబడును అని, అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేయబడునని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ మరియు పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేసిన ఆర్.డి.ఓ కె బాలకృష్ణ

**జగ్గయ్యపేట** జగ్గయ్యపేట పట్టణంలో ఎరువులు,పురుగు మందులు, విత్తనాలు అమ్మే దుకాణాలను నందిగామ ఆర్.డి.ఓ కె బాలకృష్ణ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.పట్టణంలో గ్రోమోర్ కంపెనీ, శ్రీ ప్రియా ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ %౦% సీడ్స్ దుకాణాలను ఆర్.డి.ఓ కె బాలకృష్ణ తనిఖీలు చేపట్టారు.దుకాణంలో స్టాక్ పాయింట్ ని,షాపు రెన్యువల్,ఈ పాస్ రికార్డులను తనిఖీ చేసారు.గ్రోమోర్ కంపెనీలో ఈ పాస్ లో అరటన్ను తేడాను గమనించారు.దానికి సంబంధించిన ఈ రోజు స్టాక్ అమ్మకం ఎంట్రీ చేయకపోవడంతో తేడా ఉన్నట్లు వెంటనే వాటిని కూడా ఈ పాస్ లో ఎక్కించాలన్నారు.శ్రీ ప్రియా ఫర్టిలైజర్స్ షాపులో కొన్ని కంపెనీలకు సంబంధించి



అమెన్మెంట్ రెన్యువల్ లేకపోవడంతో వారిపై ఆయన ఆగ్రహించారు.ప్రతి ఫర్టిలైజర్స్ షాపులో డిఏపి,యూరియా కొరత లేకుండా రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు.వేరొకటి కొంటే డిఏపి,యూరియా అమ్ముతామని తెలియజేస్తే వారి పై చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.కృత్రిమ కొరతను సృష్టించి రైతులను ఇబ్బందులు గురిచేస్తే మరియు అధిక ధరలతో అమ్మితే సహించేది లేదన్నారు.ఈ సంవత్సరం నుండి పర్యావరణం మరియు ప్రజల ఆరోగ్యాలను కాపాడటానికి 12% నానో యూరియా ని ఖచ్చితంగా రైతులకు అవగాహన కల్పించి అమ్మాలన్నారు.రైతులను ఇబ్బందులు గురిచేస్తే కలెక్టర్ కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ ని సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్.డి.ఓ కె బాలకృష్ణ, జగ్గయ్యపేట ఏడిఏ ని భవాని,ఎం వరలక్ష్మి, జగ్గయ్యపేట ఆర్ఐ సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పి4 బంగారు కుటుంబంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి : సిటీ ఎమ్మెల్యే వనమాడి పిలుపు

**కాకినాడ**

ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నా కొన్ని కుటుంబాలు ఇంకా అట్టడుగు స్థాయిలోనే ఉండిపోతున్నాయని గ్రహించిన సీఎం చంద్రబాబు నాయుడు పి4(పబ్లిక్ ప్రయివేటు ప్రజల పార్ట్నర్షిప్)పథకం ప్రవేశపెట్టారని కాకినాడ నగరంలో స్థితిమంతులు ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు(కొండబాబు)పిలుపునిచ్చారు. స్మార్ట్ సిటీ కార్యాలయంలో పి4పథకంపై ఎమ్మెల్యే కొండబాబు అధ్యక్షతన నగరంలోని వ్యాపార, పారిశ్రామిక వేత్తలు, భవన నిర్మాణ దారులు, వైద్య ప్రముఖులు, విద్యా సంస్థల ప్రతినిధులు, ఉద్యోగులతో అవగాహన, సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా కాకినాడ పాల సంస్థ అదనపు కమిషనర్ సుధాకర్ మాట్లాడుతూ పి 4 కార్యక్రమం సారాంశాన్ని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి 4 కార్యక్రమంలో దత్తత తీసుకున్న వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సభలో తెలియజేశారు.ఈసందర్భంగా సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ పేదరికంలో అట్టడుగున ఉన్న పేద ప్రజలను పైకి తీసుకువచ్చేందుకు స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంస్థలు, ధనవంతులు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యమై కాకినాడలో విజయవంతం చేయాలని సూచించారు. 20నుండి25కుటుంబాలకు చేయూత ఇచ్చేందుకు మునిసిపల్ ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారన్నారు.సీఎం చంద్రబాబు పేదరిక నిర్మూలన ధ్యేయంగా పి4కార్యక్రమం చేపట్టారని పేదలను ఆదుకునేందుకు పి4కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. గతంలో సీఎం చంద్రబాబు జన్మభూమి కార్యక్రమం ద్వారా విదేశాల్లో స్థిరపడిన తెలుగువారిని భాగస్వాములు చేసి పల్లెలను అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.ఆదాయాన్ని బట్టి ఖర్చులు ఉండాలి. విచ్చలవిడిగా ఖర్చులు చేస్తే కుటుంబాలు విచ్ఛిన్నం అవుతాయన్నారు. గతంలో విజన్2020ప్రవేశపెట్టి సీఎం చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారన్నారు. రాష్ట్రం విడిపోయాక చంద్రబాబు 2047 విజన్ తో ముందుకు వెడుతున్న సమయంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి వైపు తీసుకువెళ్లిందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతోందని, అయినప్పటికీ కొంత మంది పేదలు అట్టడుగు స్థాయిలో ఉండిపోతున్నారన్నారు. కాకినాడ నగరంలో సుమారు 15వేల కుటుంబాలు పేదరికానికి దిగువన ఉండిపోయాయని సర్వేలో గుర్తించడం జరిగిందన్నారు. స్వచ్ఛంద సంస్థలు, లయన్స్, రోటరీ వంటివి ఎంత సహకారం అందించినా పేదల కుటుంబాల్లో మార్పు రావడం లేదన్నారు. సీఎం చంద్రబాబు ఆలోచన మేరకు పి4 పథకం కింద పేదవారికి సాయం చేయాలన్నారు,స్థితి మంతులు వారి పరిధిలో కొన్ని కుటుంబాలను దత్తత తీసుకోవాలని కోరారు.కాకినాడ స్మార్ట్ సిటీ ఏర్పాటు అయ్యాక నగరాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసామని, ప్రతిఒక్కరు సాయం అందించాలని కోరారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ దగ్గర ఫండింగ్ లేదు.. మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు ఆలోచించి చేయగలిగింది చేస్తామని అధ్యక్షుడు గ్రంధి బాబ్జి పేర్కొన్నారు. అవకాశం ఉన్నంత మేర ఎప్పుడూ సాయం చేస్తామని ఈ పథకం ద్వారా నెలకు లక్ష రూపాయలు వ్యయం చేస్తామని ఎన్ఎస్ నారాయణమ్ మురళి అన్నారు.షిప్పింగ్ ఏజెన్సీస్ బాబు మాట్లాడుతూ ప్రతినిధులతో ఆలోచించి నిర్ణయం తీసుకుంటామన్నారు. మాజీ ఎంపీ చిట్టూరి రవీంద్ర మాట్లాడుతూప్రభుత్వాలు మారినా ఈ పథకం కొనసాగాలన్నారు.ఒక కమిటీ ఏర్పాటు చేసి నిరంతరం కొనసాగించేందుకు కృషి చేయాలని,



పి4 పథకానికి తన సహకారాన్ని అందిస్తామన్నారు. బాదం బాలకృష్ణ మాట్లాడుతూనెలకు లక్ష రూపాయలు తగ్గకుండా సహాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు వ్యాపార వేత్తలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్ సమావేశానికి హాజరైన వివిధ సంస్థల ప్రతినిధుల చేత పి 4 బంగారు కుటుంబాలకు మార్గదర్శకులుగా మారుతామని నినాదాలు చేయించారు. ఈ సమావేశంలో హెల్త్ ఆఫీసర్ డా.పృథ్వీచరణ్, టిపిఆర్ఓ శైలజ, మునిసిపల్ అధికారులు

# విద్యార్థులకు యూనిఫాం అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట** జగ్గయ్యపేట పట్టణంలోని మిట్టగూడెంలో గల జిల్లా పరిషత్ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న ఆర్థికంగా వెనుకబడిన 52 మంది విద్యార్థినులకు యూనిఫారాలను జగ్గయ్యపేట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా బహుకరించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రత్యేక అతిథిగా పాల్గొని విద్యార్థులకు యూనిఫారాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలకు విద్యలో ప్రోత్సాహం లభించాలి. సమాజంలో ప్రతి ఒక్కరూ చదువుతో ఎదగాలని మనందరి ఆకాంక్ష. ఇలాంటి సేవా కార్యక్రమాలు పేద విద్యార్థులకు ఎంతో దోహదం చేస్తాయి అని అన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను అని పేర్కొన్నారు.మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ కోసం చిన్న సహాయం చేసినందుకు సంతోషంగా ఉంది. ప్రతి విద్యార్థి చదువులో మెరుగై సమాజానికి ఉపయోగపడాలని నా ఆకాంక్ష" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ తుటిని కృష్ణారావు,కౌన్సిలర్ గొట్టే నాగరాజు, గింజుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ టాక్స్ రద్దుతో లారీ యూనియన్ ఆధ్వర్యంలో కూటమి సారధులకు పాలాభిషేకం

కాకినాడ అనేక సమస్యలతో సతమతం అవుతున్న లారీ యజమానులకు కూటమి ప్రభుత్వం గ్రీన్ టాక్స్ తగ్గించి లక్షలాదిమంది కుటుంబాలకు ఊపిరి పోసిన నేపథ్యంలో దానికి కృతజ్ఞతా భావంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లారీయూనియన్ ఆధ్వర్యంలో కూటమి సారథులు ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లారీ యూనియన్ అధ్యక్షులు దుగ్గన బాబ్జి మీడియా తో మాట్లాడుతూ దేశ ప్రగతికి కీలకమైన రవాణా రంగాన్ని గత వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేసే విధంగా ఇష్టా రీతిన వ్యవహరించిన సందర్భంలో లారీ ల నిర్వాహణ కష్టం గా మారి అనేక మంది లారీ యజమానులు గడ్డి మందు తాగి ఆత్మహత్యలకు పాల్పడిన సందర్భాలు అనేకం ఉన్నాయని తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో లారీ యజమానుల ఆవేదన గడచిన కొద్ది సంవత్సరాలుగా తీవ్రంగా పెరిగింది. ముఖ్యంగా వైకాపా ప్రభుత్వం హయాంలో రవాణా రంగంపై విధించిన భారం వల్ల అనేక లారీ యజమానులు ఆర్థికంగా కుంగిపోయారు. ముఖ్యమైన సమస్యలు ఇలా ఉన్నాయి: గత ప్రభుత్వం టాక్స్ పేరుతో ప్రతి వాహనంపై అధికంగా పన్నులు విధించడంతో ఒక్కో యజమానిపై రూ. 70,000లకు పైగా బకాయిలు పెరిగాయి. ఇవి చెల్లించకపోతే ఫిటినెస్, రెన్యూవల్ వంటివి నిలిపివేయడం జరిగింది. ఇది వృత్తి జీవనంపై తీవ్ర ప్రభావం చూపించిందన్నారు. సీసీ కెమెరాల ఆధారంగా చలానాలు:పలు సందర్భాల్లో ట్రాఫిక్ నియమాలు



ఉల్లంఘన అయినా కాని, నిర్దిష్ట ఆధారాలు లేకుండానే భారీ జరిమానాలు విధించడం యజమానుల మీద అదనపు భారం వేసింది. ఒకే లారీపై పదుల సంఖ్యలో చలానాలు నమోదయ్యాయని బాబ్జి పేర్కొన్నారు.కొన్ని సందర్భాల్లో అధికారులు టైమ్లో పన్నులు వసూలు చేయకపోవడం వల్ల తరువాత భారీ మొత్తాన్ని ఒకేసారి వసూలు చేయడం యజమానులను ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు.అప్పుల ఊబిలో కూరుకుపోయిన కొంతమంది లారీ యజమానులు గడ్డి మందు తాగి ప్రాణాలు తీసుకోవాల్సిన స్థితికి చేరిన దారుణ సంఘటనలు నమోదయ్యాయని తెలిపారు2024 ఎన్నికల అనంతరం ఏర్పడిన కూటమి ప్రభుత్వం (తెలుగుదేశం %-% జనసేన %-% బీజేపీ) కొన్ని కీలకమైన నిర్ణయాలు తీసుకున్న నేపథ్యంలో ముఖ్యంగా గ్రీన్ టాక్స్ తగ్గింపు ద్వారా లారీ యజమానులకు కొంత ఊరట కల్పించిందని. ఇది లక్షలాది కుటుంబాలకు ఆర్థికంగా ఊపిరి పోసి ప్రాణాలు కాపాడడం జరిగిందన్నారు.దీనికి కృతజ్ఞతగా తూర్పుగోదావరి లారీ యూనియన్ ఆధ్వర్యంలో మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు.. పాత బకాయిలపై మినహాయింపు లేదా తక్కువ వడ్డీతో దశవారీగా చెల్లింపు అవకాశంఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.. సీసీ కెమెరాల ఆధారంగా చలానాల సమీక్ష, దుర్వినియోగ నిరోధం.. డిజిటల్ ట్రాన్సాక్షన్ల ప్రోత్సాహిస్తూ, యజమానులకు ట్రాన్స్పరెంట్ సమాచారం అందేలా పోర్టల్స్ ఏర్పాటు. లారీ యజమానులకు సబ్సిడీ లోన్లు, ఫిట్నెస్ ఇన్సూరెన్స్ మినహాయింపులు., లారీ డ్రైవర్లు, యజమానుల బీమా, హెల్త్ కేర్ ఫెసిలిటీలు, సంక్షేమ నిధి ఏర్పాటుచేయడంరవాణా రంగం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటి ఈ రంగాన్ని కాపాడడం కోసం కూటమి ప్రభుత్వం విధానపరమైన మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని . ఇప్పటికే ప్రారంభించిన గ్రీన్ టాక్స్ తగ్గింపు మంచి సంకేతంగా భావిస్తున్నామన్నారు. ఇది కొనసాగుతూ లారీ యజమానుల సంక్షేమం కోసం నిరంతర చర్యలు తీసుకుంటే మాత్రమే వారికి భద్రత, ఆర్థిక స్థిరత్వం కలిగి సంక్షోభంలో ఉన్న రవాణా రంగాన్ని పది కాలాలు పాటు నిలబెట్టే అవకాశం ఉంటుందని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లారీ యూని యన్ అధ్యక్షులు దుగ్గన బాబ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో 26 యూని యన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆటో మ్యూటేషన్ తో ఆస్థి పన్నుల్లో పేరుమార్పు ఇక సులభతరం వేగవంతం కమిషనర్ భావన



కాకినాడ )జులై 29: కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని ఆస్థుల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు, ఆస్థిపన్ను పేరుమార్పునకు ఆటో మ్యూటేషన్ విధానంతో సులభతరమైన, వేగవంతమైన సేవలు అందుబాటులోకి రానున్నట్లు కమీషనర్ భావన తెలిపారు. . ఆస్థుల రిజిస్ట్రేషన్ సమయంలో, ఆస్థి యజమానిపై పన్ను పేరు మార్పులకు జరుగుతున్న ఇబ్బందులు, జాప్యం తొలగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కమిషనర్ పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇప్పటికే విజయవాడలో ప్రతిష్టాత్మకంగా ఆటో మ్యూటేషన్ విధానం అమలు చేస్తుండగా, వచ్చిన ఫలితాలతో మొదటగా రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్ లలో ఈ విధానం ఆగస్టు 1వ తేదీ నుండి అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. దీంతో ఇకపై ఆస్థులు కొనుగోలు, అమ్మకాలు జరిగినపుడు పన్ను పేరుమార్పుకు కార్పొరేషన్ కు రావాల్సిన అవసరం లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలోనే ఆస్థి, ఖాళీ స్థలములపై ఉన్న పాత బకాయి చెల్లించి, పన్ను పేరుమార్పునకు సంబంధించి మ్యూటేషన్ ఛార్జీలు చెల్లించిన వెంటనే పన్ను పేరుమార్పు పత్రములను ఎటువంటి కాలయాపన లేకుండా మ్యూటిషన్ పత్రాలు పొందవచ్చువని కమిషనర్ భావన తెలిపారు. నూతనముగా ప్రవేశపెట్టిన ఈ సేవలను నగరప్రజలు అంతా ఉపయోగించుకోవాలని కమిషనర్ భావన విజ్ఞప్తి చేశారు.

# సమస్యలపై చర్చ



భీమవరం జులై 29 :అంతర్ జిల్లా బదిలీలు, పొజిషన్ ఐడిల సమస్యలపై విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు కి, విద్యా మంత్రి ఆకుల రమణకి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. తరువాత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ ని కలిసి సమస్యలపై చర్చించడం జరిగింది. 1. జీతాల సమస్య ఫైల్ ముఖ్యమంత్రి వెళ్ళింది. 1,2 రోజుల్లో జీఓ ఇచ్చి పరిష్కారం చేస్తామని చెప్పారు.

2. అంతర్ జిల్లా బదిలీలపై ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

3. ప్లస్ టూ హై స్కూల్స్ లో పిజిటిల సర్వీస్ రూల్స్ రూపొందించి అర్హులైన స్కూల్ అసిస్టెంట్ల నుండి ప్రమోషన్ల ద్వారా నియామకం చేపట్టాలని కోరడం జరిగింది.

4. అడ్మిషన్లు పూర్తి అయ్యే లోపు కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరగా ఫైల్ ఫైనాన్స్ లో ఉందని, వచ్చిన వెంటనే కాలేజీ ప్రారంభిస్తామని చెప్పారు.

5. డిగ్రీ కాలేజ్ లెక్చరర్స్ బదిలీలు త్వరలో చేపడతారు.

6. %బా+శీ% సెక్రటరీలను పదవీకాలం పూర్తి అయ్యేవరకు కొనసాగించాలని కోరడం జరిగింది.

# పట్టణంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

- అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి .. శివారు ప్రాంతాలకు కూడా నీటిని అందించాలి
- కాంట్రాక్టర్ లతో మాట్లాడి పనులు మొదలు పెట్టాలి
- భీమవరం మున్సిపల్ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం )జులై 29 : పట్టణంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, కాలయాపన లేకుండా పనులను సకాలంలోనే పూర్తి చేయాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. మున్సిపల్ సమీక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగకూడదని, ప్రభుత్వం నుంచి కాంట్రాక్టర్ లకు నిధులను అందించే బాధ్యత మాది అని, ఒక పని చేయాలంటే 6 నెలలు లేక ఏడాది పడుతుందని, కాలయాపన లేకుండా త్వరితగతిన పనులను పూర్తి చేయాలని అన్నారు. ప్రస్తుతం చేయాల్సిన 81 పనులను కూడా పూర్తి చేయాలని, చాలా చోట్ల మంచినీటి సమస్యలపై ఫిర్యాదులు వస్తున్నాయని, శివారు ప్రాంతాలకు కూడా నీటిని అందించాలన్నారు. రెవెన్యూ లోటు లేకుండా చూడాలని, అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. పట్టణంలో జరిగే అభివృద్ధి పనులకు కాంట్రాక్టర్లు ముందుకు రావాలని, వారికీ పూర్తి సహకారం మేము అందిస్తామని హామీ ఇచ్చారు.

**అభివృద్ధి చెందుతున్న పట్టణం భీమవరం**

రాష్ట్రంలోనే శాంతిమైన అభివృద్ధి చెందుతున్న పట్టణం మన భీమవరం అని, ప్రతి అధికారిని ఇక్కడ ప్రజలు గౌరవించి ఆదరిస్తారని, మౌలిక సదుపాయాలను కల్పించాలని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. ప్రజల నుంచి పిర్యాదులు వస్తే 24 గంటల్లోగా సమస్యను పరిష్కరించేలా సమస్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. తాగునీటి సమస్య లేకుండా ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిని ఏర్పాటు చేయాలని, రోడ్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త రోడ్లపై పడేయకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపాలిటీలో అవినీతి లేకుండా పని చేయాలని, మున్సిపాలిటీకి వస్తే 10 నిమిషాల్లో పని పూర్తి అవుతుంది అనేలా పని చేయాలే తప్ప ఇబ్బందులు పెట్టకూడదని అన్నారు. భీమవరం నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. సమావేశంలో ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ఉల్లంపర్రు పుంతకోడు ప్రక్షాళన..

## రైతాంగానికి మేలు చేసిన మంత్రి రామానాయుడు

పోడూరుజులై 29: మండలం ఉల్లంపర్రు ప్రాంతంలో పుంత కోడు ప్రక్షాళన పనులతో రైతులు ఆనంద వ్యక్తపరుస్తున్నారు. సుమారు నాలుగు లక్షల రూపాయలతో చేపట్టిన ఈ మురుగు పుంతకోడు పనులతో ఆ ప్రాంతం రైతాంగానికి ముంపు సమస్య తీరింది. దీర్ఘకాలికంగా కోడు పూడిక దశకు చేరుకోవ డంతో రైతులు ముంపు సమస్యను అనుభవిస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం లో నాయకుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోలేదు. ఎన్నికలకు ముందు మంత్రి రామానాయుడు దృష్టికి రైతులు తీసుకువెళ్లగా మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీ సమస్యను తీర్చే బాధ్యత నాదంటూ హామీ ఇచ్చారు. నేడు హామీని నెరవేర్చడంతో రైతులంతా రామానాయుడు కు రుణపడి ఉంటామంటూ కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

# విజ్ఞానాన్ని పెంపొందించేలా పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలి



ఏలూరు,. ప్రభుత్వ పాఠశాలల్లోని గ్రంధాలయాలలో విద్యతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించేలా పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఉపాధ్యాయులను సూచించారు. స్థానిక రామచంద్రరావుపేటలోని శ్రీమతి ఈదర సుబ్బమ్మదేవి నగరపాలక సంస్థ హైస్కూల్ ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, పాఠశాలలో విద్యాబోధన, విద్యార్థులకు సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని గ్రంధాలయాన్ని , విద్యార్థులకు అందులో అందుబాటులో ఉంచిన పుస్తకాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులలో సృజనాత్మకతను, విజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయన్నారు. గ్రంధాలయంలో విద్యకు సంబందించిన పుస్తకాలనే కాక విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులలో పుస్తక పఠనాసక్తిని పెంచేలా ఉపాధ్యాయులు ప్రేరణ కలిగించాలన్నారు. విద్యార్థులకు అభిరుచి తగిన పుస్తకాలను అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులలో పుస్తకపఠనాన్ని పెంపొందిస్తే విజ్ఞానాన్ని సంపాదించడమే కాక, వారి దృష్టి ఇతర కార్యకలాపాల నుండి మళ్లించి విద్యపైనే దృష్టి కేంద్రీకరించేలా చేయవచ్చన్నారు. గ్రంధాలయంలో పుస్తకాలూ చదువుకునేందుకు వీలుగా సౌకర్యవంతంగా ఉండేలా చూడాలన్నారు. పాఠశాలలోని గ్రంధాలయానికి ఏమైనా పుస్తకాలు అవసరం అయితే అందుకు సంబంధించి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో పారిశు ద్ధ్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట సమగ్ర శిక్ష ఏపిసి పంకజ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుటుంబరావు, ప్రభృతులు ఉన్నారు.

# ఆగష్టు 19,20 తేదీల్లో తణుకులో జరుగనున్న సీపీఐ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలి

## సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు




తణుకు జులై 28 : ఆగష్టు 19,20 తేదీల్లో తణుకులో జరుగనున్న సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా సమితి 27 వ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపునిచ్చారు. మంగళవారం గణపవరం వాసవీ కళ్యాణ మండపం నందు జరిగిన గణపవరం సీపీఐ మండల 4 వ మహాసభలో భీమారావు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ మహాసభలు సందర్భంగా ఆగష్టు 19 న తణుకు పట్టణంలో జరుగనున్న ప్రజాప్రదర్శన, బహిరంగ సభలకు అధిక సంఖ్యలో సీపీఐ,ప్రజా సంఘాల శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈమహాసభలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారన్నారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు దేగా ప్రభాకర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటిపాక మధు తదితరులు హాజరవుతున్నారన్నారు. సీపీఐ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ప్రతీ మూడేళ్ళకు ఒకసారి జరిగే పార్టీ మహాసభలు విజయవంతానికి అందరూ సహకరించాలని భీమారావు కోరారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక,మతతత్వ కార్పోరేట్ అనుకూల విధానాలు,రాజ్యాంగ స్వయం ప్రతిపత్తి సంస్థలను నిర్వీర్యం చేస్తూ సాగిస్తున్న అప్రజాస్వామిక విధానాలుపైన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు ముఖ్యంగా పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇస్తామన్న హామీ అమలు తదితర అంశాలపై చర్చించి మహాసభల్లో పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. మహాసభలు విజయవంతానికి అందరూ సహకరించాలని భీమారావు కోరారు. సీపీఐ మండల మహాసభకు సీపీఐ నాయకులు తాడేల వాసు,పెనగంటి శ్రీను అధ్యక్షత వహించారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కలిశెట్టి వెంకట్రావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.సీతారాం ప్రసాద్,జిల్లా సమితి సభ్యులు గంజి రాజు, సనపల శ్రీనివాస్, మండల నాగేశ్వరావు, యు. జయకృష్ణ,తమరాని శ్రీనివాస్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆలిండియా పాస్టర్ ఫెడరేషన్ సమావేశం

## ప్రెసిడెంట్ రె. రెబ్బ ఇమాన్యుల్, కార్యదర్శిగా టీ జీవన్ కుమార్, ట్రెజరర్ గా ఎన్ సాల్మన్ బాధ్యతలు స్వీకరణ



ఏలూరుఆల్ ఇండియా పాస్టర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సంఘ కార్యదర్శి జీవన్ కుమార్ మాట్లాడుతూ ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ పాస్టర్లకు గౌరవేతన%శీ% అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,సేవా ఆధ్యాత్మిక ప్రేమను పెంపొందించేందుకు మా పాస్టర్లు చేస్తున్న సేవను గుర్తించాలని మత విద్వేషాలకు వెళ్లకుండా ప్రభుత్వాల సైతం తమ పాస్టర్లను గౌరవించాలని అలాగే క్రైస్తవ్యం అంటే మతం కాదని క్రైస్తవ్యం ఒక మార్గం అని తెలిపారు. ఆల్ ఇండియా పాస్టర్ ఫెడరేషన్ చైర్మన్ గాబ్రియేలు,ఆల్ ఇండియా ఫెడరేషన్ కార్యదర్శి జీవన్ కుమార్ అన్నారు. ఆల్ ఇండియా పాస్టర్ ఫెడరేషన్ కార్యక్రమానికి మాజీ ఐపిఎస్ అదికారి కూచిపూడి బాబురావు,రాష్ట్ర మాజీ హెూం మంత్రి తానేటి వనిత, వివిధ రాష్ట్రాల పాస్టర్లు పలువురు ప్రముఖుల ఆధ్వర్యంలో ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు మాట్లాడారు. ప్రభుత్వాలు సైతం తమకు సహకారం అందించాలని తాము ప్రేమను ఆధ్యాత్మికత మాత్రమే పెంపొందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు తో పాటు రాష్ట్రవ్యాప్తంగా దైవజనులు పాస్టర్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## దంతులూరి నారాయణరాజు కళాశాల సప్లిమెంటరీ విద్యార్థులకు..

# స్పెషల్ డ్రైవ్ ఎగ్జామినేషన్స్ నోటిఫికేషన్ విడుదల



భీమవరంలజులై 29 : స్దానిక దంతులూరి నారాయణరాజు కళాశాలలో 2001-02 విద్యాసంవత్సరం నుండి 2019-20 విద్యాసంవత్స రం వరకూ డిగ్రీ కోర్సులలో జాయిన్ అయి, పరీక్షలలో ఉత్తీర్ణత సాదించని విద్యార్ధినీ విద్యార్థులకు స్పెషల్ డ్రైవ్ ఎగ్జామినినేషన్స్ నిర్వహించటం జరుగుతుందని దానికి సంబంధించిన నోటిఫికేషన్ ఈ రోజు విడుదల చేసామని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి.మోజెస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ గాదిరాజు సత్యనారాయణ రాజు(బాబు), కళాశాల అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ గోకరాజు పాండు రంగరాజు లు పాల్గొని స్పెషల్ డ్రైవ్ కు సంబంధించిన నోటిఫికోషన్ విడుదల చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2001-02 నుండి 2019-20 వరకూ కళాశాలలో జాయిన్ అయి ఉత్తీర్ణత సాదించని విద్యార్థులకు సంబంధిత సబ్జెక్టులు లలో ఈ స్పెషల్ డ్రైవ్ ఎగ్జామినేషన్స్ నిర్వహిస్తామని, ఇది విద్యార్థులు పరీక్షలలో ఉత్తీర్ణత సాధించటానికి ఒక సువర్ణ అవకాశం అని తెలిపారు. ఈ పరీక్ష నిర్వహించటా నికి కావలిసిన అన్ని అనుమతులు యూనివర్సిటీ నుండి తీసుకున్నామని ఈ పరీక్ష జనవరి / ఫిబ్రవరి 2026 లో నిర్వహిస్తామని తెలియజేసారు. ఈ స్పెషల్ డ్రైవ్ ఎగ్జామినేషన్స్ లో ఉత్తీర్ణత సాధించక పోతే వారికి భవిషత్యులో మరొక సారి పరీక్షలు నిర్వహించటం జరుగదని తెలిపారు. కావునా ఈ స్పెషల్ డ్రైవ్ ఎగ్జామినేషన్స్ అవకాశాన్ని వినియోగి ంచుకుని మరుయు ఫెయిల్ అయిన అభ్యర్దులకు డిగ్రీ పూర్తి చేసుకునే అవకాశాన్ని కూడా కోల్పోతారని తెలియజేసారు. ఈ సందర్బంగా కళాశాల అడ్మినిస్టేటివ్ ఆఫీసర్ మరియు పాలకవర్గ సభ్యులు శ్రీ పి.రామకృష్ణంరాజు మాట్లాడుతూ ఈ పరీక్షలు నిర్వహించటానికి అన్ని సహాయ సహకారాలు యాజమాన్యం వారు అందిస్తున్నారని, ఈ అవకాశాన్ని




విద్యార్థులందరూ తప్పని సరిగా ఉపయో గించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు శ్రీ అల్లూరి సురేంద్ర, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ శ్రీ డి.శ్రీనివాస రాజు, అడిషనల్ కంట్రోలర్స్ శ్రీ వి.చంద్రశేఖర్, శ్రీ కె.సంతోష్, అటానమస్ ఎగ్జామినేషన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్‌లో అద్భుతం.. 18 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడే



హైదరాబాద్: నాగార్జున సాగర్ జలాశయం 18 ఏళ్ల తర్వాత జూలై నెలలోనే పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకుంది. ఎగువ ప్రాంతాల నుంచి వరద వస్తుండటంతో అధికారులు ఆరు క్రస్ట్ గేట్లను తెరిచి 50 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ నాగార్జున సాగర్ జలాశయానికి సంబంధించి ఒక అరుదైన ఘటన వెలుగు చూసింది. పైగా 18 ఏళ్ల తరవాత.. మళ్లీ ఇప్పుడే ఇలా జరగడం విశేషం. దీని పట్ల రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంతకు నాగార్జున సాగర్‌లో జరిగిన ఆ అద్భుతమైన సంఘటన ఏంటంటే.. సాగర్ జలాశయం జలకళతో కనువిందు చేస్తుంది. సాధారణంగా క్రితం సంవత్సరాలతో పోల్చి చూస్తే.. ఈ ఏడాది జులై నాటికే నాగార్జున సాగర్‌లో నీటి మట్టం పూర్తి స్థాయికి చేరుకుంది. 18 సంవత్సరాల తర్వాత మళ్లీ ఇలా జులైలోనే నాగార్జున సాగర్‌లో పూర్తి స్థాయి నీటి మట్టం చేరడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ వివరాలు..గత కొన్ని రోజులుగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాక.. ఎగువ ప్రాంతాల్లో కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కృష్ణా నదిలోకి భారీగా వరద నీరు చేరడంతో.. కృష్ణమ్మ జలకళతో పరవళ్లు తొక్కుతోంది. ఎగువన కురిసిన భారీ వర్షాల వల్ల శ్రీశైలం నుంచి భారీ స్థాయిలోనాగార్జున సాగర్‌లోకి వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో గతానికి భిన్నంగా ఈ ఏడాది జులై నెలలోనే నాగార్జున సాగర్.. పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంది. ఇలా జరగడం 18 సంవత్సరాల తర్వాత ఇదే తొలిసారని అధికారులు తెలిపారు. సాధారణంగా ఆగస్టులో సాగర్ నిండుతుంది. కానీ ఈసారి జులైలోనే సాగర్ నిండింది.ఎగువ ప్రాంతాల నుంచి వరద కొనసాగుతుండటంతో అధికారులు మంగళవారం నాడు 6 క్రస్ట్ గేట్ల తెరిచి 50 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగనుంది. వరద నీటికి సంబంధించి సోమవారం సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం ప్రకారం... శ్రీశైలం నుంచి 1,47,195 క్యూసెక్కుల వరదనీరు సాగర్‌కు చేరింది. దీంతో ప్రస్తుతం సాగర్ జలాశయంలో నీటిమట్టం 584.70 అడుగులకు చేరింది.నేడు ముగ్గురు మంత్రులు చేతుల మీదుగా.. ప్రాజెక్టు కుడికాల్వ, ఎడమకాల్వ, ప్రధాన విద్యుత్ కేంద్రం, ఎస్ఎల్బీసీ ద్వారా మొత్తంగా మొత్తంగా 42,613 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఇదిలా ఉంటే సాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటి నిలువ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా.. ప్రసుత్తం జలాశయంలో 296.56 టీఎంసీల నీరుంది.నాగార్జునసాగర్ నీటిమట్టం మంగళవారం ఉదయం 10 గంటలకు 586 అడుగులను దాటే అవకాశముందని అధికారులు తెలిపారు. ముగ్గురు మంత్రులు కలిసి నీటిని దిగువకు విడుదల చేయనున్నారు. సాగర్ నీరు వదిలితే ఆయకట్టు ప్రాంతాల్లో సాగు పనులు మరింత ఊపందుకుంటాయి. చాలా మంది రైతన్నలు వరి సాగుకై.. సాగర్ నీటి విడుదలకై వేచి చూస్తున్నారు. వారంతా ఇప్పుడు వరి సాగు పనులు మొదలు పెడతారు.

# 'సృష్టి' ద్వారా పిల్లల్ని కన్న తల్లిదండ్రుల పరిస్థితేంటి..?



సికింద్రాబాద్‌లోని సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ ఘటన సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో నిర్వాహకుల అరాచకాలు వెలుగులోకి వస్తున్నాయి. సరోగసీ పేరుతో పేదల నుంచి శిశువులను తక్కువ ధరకు కొని, సంతానం లేని వారికి లక్షల్లో విక్రయించినట్లు దర్యాప్తులో తేలింది. దాంతో పాటుగా బిచ్చగాళ్లకు బీరు, బిర్యానీ ఆఫర్ చేసి వారి నుంచి వీర్యం సేకరించినట్లు బయటపడింది. అండాలను కూడా పేదల నుంచి కొనుగోలు చేసినట్లు పోలీసులు దర్యాప్తులో వెల్లడైంది. దీంతో సృష్టి సెంటర్ ద్వారా పిల్లలు పొందిన వారు ఆందోళన చెందుతున్నారు.సికింద్రాబాద్ సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ నిర్వాహకుల అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. సరోగసీ పేరుతో పేద దంపతుల నుంచి శిశువులను తక్కువ ధరకు కొని, సంతానం లేని వారికి లక్షల్లో విక్రయించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. అత్యంత దిగ్భ్రాంతికర విషయాలు కూడా బయటపడ్డాయి.సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లోని రైల్వే స్టేషన్ ఫుట్‌పాత్‌లపై ఉండే బిచ్చగాళ్లకు బీరు, బిర్యానీ ఆఫర్ చేసి వారి నుంచి వీర్యం సేకరించినట్లు తెలుస్తుంది. వీర్యం తీసుకునే సమయంలో వారికి పోర్న్ వీడియోలు చూపించేవారని సమాచారం. అండాల సేకరణ కోసం కూడా పేద మహిళలను లక్ష్యంగా చేసుకున్నారు. వీర్యం ఇస్తే రూ. 800 నుంచి రూ. 4 వేలు, అండం ఇచ్చే మహిళలకు రూ. 10 నుంచి రూ. 25 వేల వరకు చెల్లించినట్లు తెలుస్తోంది. ఇలా సేకరించిన వీర్యం, అండాలను అహ్మదాబాద్‌కు తరలించినట్లు పోలీసులు గుర్తించారు.సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్‌కు హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి, కొండాపూర్ ప్రాంతాల్లో బ్రాంచీలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అలాగే, ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, వైజాగ్‌తో పాటు ఒడిశా, కోల్‌కతాలోనూ బ్రాంచీలు విస్తరించి ఉన్నట్లు సమాచారం. నాలుగేళ్ల కిందట సికింద్రాబాద్‌లో ప్రారంభించిన ఇండియన్ స్పెర్మ్ టెక్ అనే సంస్థతో సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌కు సంబంధాలున్నట్లు తేలింది. ఇండియన్ స్పెర్మ్ టెక్ సంస్థ కూడా స్పెర్మ్ దానం చేయాలని ప్రచారం చేస్తూ వందలాది మంది నుంచి వీర్యం, అండాలు సేకరించినట్లు సమాచారం. రోజువారీ కూలీలు, పేదరికంతో బాధపడుతున్న దంపతులు, యువకులను వీరు లక్ష్యంగా చేసుకున్నారు.గోపాలపురం పోలీసులు దర్యాప్తులో భాగంగా సృష్టి క్లినిక్ నుంచి పెద్ద సంఖ్యలో ఐవీఎఫ్, సరోగసీ కేసుల రికార్డులు, ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 200 మంది దంపతులు ఈ సెంటర్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు సమాచారం. పోలీసులు ప్రస్తుతం ఐవీఎఫ్, సరోగసీ చికిత్స తీసుకున్న దంపతులకు ఫోన్లు చేస్తూ వివరాలు సేకరిస్తున్నారు. అయితే, కొందరు ఫోన్ కాల్స్‌కు స్పందించడం లేదని తెలుస్తోంది. కాగా, ఈ ఘటనపై పలువురు నెటిజన్లు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు. బిచ్చగాళ్లకి డబ్బు ఆశ చూపించి, దిక్కుమాలిన వీడియోలు చూపించి.. సేకరించిన వీర్యంతో ఐవీఎఫ్ చేశారని వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.సృష్టి టెస్టు ట్యూబ్ బేబి సెంటర్ వాళు చేసిన ఆగడాలు ఒక్కొకటిగా బయటకు వస్తుంటే జుగుప్స కలుగుతుందని... ఇక అక్కడ చికిత్స చేయించుకుని పిల్లల్ని కన్న వారి పరిస్థితి ఎలా ఉందో ఊహించుకుంటేనే భయంకరంగా ఉందని అంటున్నారు. ఒక్కరికి అనుమానం వచ్చి %ఐచీూ% పరీక్షలు చేయిస్తే భయంకర నిజాలు బయటపడ్డాయని.. ఈ టెస్టు ట్యూబ్ సెంటర్ ద్వారా సంతానం పొందిన మిగిలిన వాళ్లందరూ డీఎన్ఏ పరీక్షలకు వెళ్తే ఇంకెన్ని దారుణాలు బయటపడతాయోనని అంటున్నారు. 'సృష్టి' ద్వారా పిల్లల్ని కన్న ప్రతి పేరెంట్ తమ పిల్లలని అనుమానంగా చూడకుండా ఉంటే అదే పదివేలు అని దేవుణ్ని ప్రార్థిస్తున్నారు. ఏదీ ఏమైనా.. అది తల్లిదండ్రులకు, పిల్లలకు నరకమేనని అంటున్నారు.

# ఏపీలో టీచర్లకు భారీ ఊరట.. ఇకపై ఆ పనులు చేయనక్కర్లేదు.. ఉత్తర్వులు జారీ



అమరావతి : ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఊరటనిచ్చింది! ఇకపై పాఠశాల పనులకు సంబంధం లేని ఇతర పనుల్లో టీచర్లను భాగస్వామ్యం చేయకూడదని ఆదేశాలు జారీ చేసింది. కొన్ని జిల్లాల్లో కలెక్టర్లు టీచర్లకు ఇతర పనులు అప్పగిస్తున్నారని ఫిర్యాదులు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే పీ-4 కార్యక్రమాన్ని తప్పనిసరి చేయడాన్ని ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. మరోవైపు బీసీ వసతి గృహాల్లో ఫ్రెషర్స్ డే వేడుకలు, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు వైద్య శిబిరాలు నిర్వహించనున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్‌కు ఊరట దక్కింది. పాఠశాలలకు ప్రత్యక్షంగా సంబంధం లేని పనుల్లో వీరిని భాగస్వామ్యం చేయొద్దని అన్ని జిల్లాల కలెక్టర్లకు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ సూచించారు. ఈ మేరకు పాఠశాల విద్య డైరెక్టర్‌కు తెలియకుండా విద్యకు సంబంధం లేని పనులు అప్పగించొద్దని క్లారిటీ ఇచ్చేశారు. 'కొన్ని జిల్లాల్లో స్కూళ్లకు సంబంధం లేని పనులను టీచర్లు, హెడ్‌మాస్టర్లు, ప్రిన్సిపాల్స్‌కు అప్పగిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఇకపై హెచ్‌వోడీల అనుమతి లేకుండా ఎవరూ శాఖకు సంబంధం లేని ఇతర పనులు చేయకూడదు. పాఠశాల విద్యాశాఖకు సంబంధం లేని పనులను పాఠశాలలకు అప్పగించడం వల్ల బోధన పనులకు అడ్డంకి ఏర్పడుతోంది' అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో కలెక్టర్లు కొన్ని విభాగాల డేటా అప్‌లోడ్‌కు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్‌ను వినియోగిస్తున్నట్లు తెలిసిందన్నారు. అయితే సంబంధం లేని పనుల్ని టీచర్లకు అప్పగించొద్దని ప్రభుత్వ ఉత్తర్వులను ఆహ్వానిస్తున్నామన్నాయి ఉపాధ్యాయ సంఘాలు. అలాగే అనవసరమైన యాప్‌లను తొలగిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఉపాధ్యాయులకు ఊరట దక్కింది.ఇదిలా ఉంటే.. ఉపాధ్యాయులకు పీ-4 కార్యక్రమాన్ని తప్పనిసరి చేయడాన్ని ఏపీ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) వ్యతిరేకిస్తోంది. పీ-4లో నిర్బంధ రిజిస్ట్రేషన్లను బహిష్కరించాలని ఫ్యాప్టో పిలుపునిచ్చింది. ఉపాధ్యాయులపై కుటుంబాలను దత్తత తీసుకోవాలని ఒత్తిడి చేయడం సరికాదన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు కొన్ని కుటుంబాలను దత్తత తీసుకోవాలని ఒత్తిడి చేయడం తగదన్నారు. దత్తత తీసుకునే అంశం ఐచ్ఛికంగా ఉండాలని.. కానీ నిర్బంధం చేయడం సరికాదన్నారు. ఏలూరు జిల్లా విద్యాధికారి సోమవారం సాయంత్రంలోపు పీ-4లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఉత్తర్వులు ఇవ్వడాన్ని వారు ఖండించారు. ఉపాధ్యాయులు వేరే కుటుంబాలను దత్తత తీసుకొని ఆర్థికంగా సహాయం చేసే పరిస్థితి ఉండకపోవచ్చన్నారు ఫ్యాప్టో నేతలు. ఎవరైనా స్వచ్ఛందంగా దత్తత తీసుకుంటే సంతోషిస్తామని.. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా బీసీ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ఆగస్టు 6 నుంచి మూడు రోజుల పాటు ఫ్రెషర్స్ డే వేడుకలు జరుగుతాయి. విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించడానికి, స్నేహపూర్వక వాతావరణాన్ని పెంచడానికి ఈ వేడుకలు ఉపయోగపడతాయిఅంటున్నారు. అన్ని తరగతుల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విద్యా కమిటీల సభ్యులు, ప్రజా ప్రతినిధులు ఈ వేడుకల్లో పాల్గొంటారని మంత్రి సవిత ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు వైద్య శిబిరాలు నిర్వహించనున్నారు. నియోజకవర్గాల వారీగా మంగళవారం నుంచి అక్టోబరు 10 వరకు వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు.

# ఏపీలో విద్యార్థులు కార్పొరేట్ కాలేజీల్లో ఉచితంగా చదువుకోవచ్చు.. ఇలా చేస్తే చాలు, పూర్తి వివరాలివే

అమరావతి :ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ ముస్లిం విద్యార్థులకు ఉచిత విద్య పథకాన్ని ప్రకటించారు. దీని ద్వారా 500 మంది విద్యార్థులకు రెసిడెన్షియల్ ఇంటర్మీడియట్ విద్యతో పాటు ఐఏఎస్ కోచింగ్‌ను ఉచితంగా అందిస్తారు. కార్పొరేట్ కాలేజీల్లో %జీజుజు, చీజుజు% కోచింగ్ కూడా లభిస్తుంది. ఎంపిక కోసం టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తారు. అలాగే, ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లపై ఉచిత శిక్షణ ఇస్తామని, దర్గా అభివృద్ధికి రూ.2 కోట్లు కేటాయిస్తామని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ విద్యార్థులకు తీపికబురు చెప్పారు. ముస్లిం విద్యార్థుల కోసం నూతన ఉచిత విద్యా పథకాన్ని ప్రారంభించబోతున్నామని ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి 500 మంది ముస్లిం విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తామని తెలిపారు. రెసిడెన్షియల్‌తో కూడిన ఇంటర్మీడియట్ విద్యను ఉచితంగా అందిస్తామని.. అలాగే ఐఏఎస్ కోచింగ్‌ను కూడా ఉచితంగా అందిస్తామన్నారు. ఈ మేరకు ఆ 500మంది ముస్లిం విద్యార్థులు కార్పొరేట్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ చదువుతో పాటుగా %జీజుజు, చీజుజు% కోచింగ్ కూడా ఉచితంగా అందిస్తారు. ఈ మేరకు పదో తరగతి పాసైన విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తారు.. అందులో మంచి మెరిట్ సాధించిన విద్యార్థుల్ని ఎంపిక చేస్తారు.. వారికి కార్పొరేట్ కాలేజీల్లో ఉచితంగా చదువుకునే అవకాశం కల్పిస్తారు. ఈ విద్యార్థులు ఇంటర్ చదువుకునేందుకు అయ్యే ఖర్చు మొత్తం వక్ఫ్ బోర్డు భరిస్తుంది. వచ్చే ఏడాది నుంచి ఈ పథకాన్ని అమలు చేస్తారు.విజయవాడలోని కార్యాలయంలో వక్ఫ్‌బోర్డు పాలకమండలి సమావేశంలో ప్రవేశపెట్టిన అజెండాలపై ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం కొత్తగా నియమితులైన ముతవల్లీలు, మేనేజింగ్ కమిటీల సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసి ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లపై ఉచిత శిక్షణ ఇస్తామని, ఆ తర్వాత మిషన్లను పంపిణీ చేస్తామన్నారు. ప్రతి వక్ఫ్‌బోర్డు సంస్థ ఆదాయానికి అనుగుణంగా విద్యార్థులను దత్తత తీసుకోవాలని కోరారు అబ్దుల్ అజీజ్. సంస్థ ఆదాయాన్ని పెంచి అది పిల్లల చదువుకు ఉపయోగపడేలా వినియోగించాలి అని సూచనలు చేశారు. ఆ సంస్థకు వచ్చే డబ్బును పిల్లల చదువుల కోసం ఉపయోగించాలన్నారు. 'మీ సొంత పిల్లలను' చదివించిన భావనతో వారి బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.కొత్తగా ముతవల్లీలు, మేనేజింగ్ కమిటీల సభ్యులకు ఇచ్చేది పదవులు కాదని బాధ్యతని ఇస్తున్నామన్నారు అజీజ్. గతంలో వక్ఫ్ బోర్డు ద్వారా ముస్లిం సమాజానికి ఎటువంటి సంక్షేమం జరగలేదన్నారు. గతంలో ఎంతో మంది దాతలు వేల ఎకరాలు దానం చేసి వెళ్లారని.. దాదాపు 70 వేల ఎకరాల భూమిలో 30 వేల ఎకరాలు ఆక్రమణకు గురై వక్ఫ్ బోర్డు చేతుల్లో లేకుండా పోయింది. మిగిలిన భూముల్లో దాదాపు 15 వేల ఎకరాలు ప్రభుత్వం స్వాధీనం చేసుకుందన్నారు. దేవుడి ఆస్తులను చౌకగా కోరుకోకూడదని, ప్రీమియంగా తీసుకోవాలి అన్నారు. ఒక విద్యార్థిని సమాజం ఉన్నత చదువు చదివించాలని సమాజానికి తిరిగి మేలు చేస్తాడన్నారు. అందరూ తనతో కలిసి నడిస్తే ముస్లిం సమాజాన్ని ఉన్నతమైన స్థానంలో నిలబెడతామన్నారు అబ్దుల్ నజీర్.

**దర్గాను సందర్శించిన అజీజ్**


ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పెద్ద కాకానిలో హజరత్ సయ్యద్ బాజిషాహీద్ బాబా అవులియా దర్గాను సందర్శించారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దర్గా పరిసర ప్రాంతాలను పరిశీలించారు. దర్గాకు వచ్చిన




భక్తులతో మాట్లాడి వారికి తలెత్తే ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. పరిసర ప్రాంతాలు శుభ్రంగా లేవని అధికారాలను మందలించారు. దర్గా పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చేవారం మళ్లీ పర్యటనకు వస్తానని ఈలోపు దర్గా పరిసర ప్రాంతాలన్నీ శుభ్రంగా ఉండాలిఅన్నారు. స్థానికులు ఆయన దృష్టికి పలు సమస్యలను తీసుకుని వచ్చారు. వాటిని త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దర్గా వద్ద భక్తుల దగ్గర నుంచి మరుగుదొడ్ల వినియోగం కోసం వసూలు చేస్తున్న రుసుము రద్దు చేయాలని అధికారులను ఆదేశించారు.ఇదొక ఘన చరిత్ర కలిగిన దర్గా అని, దర్గా చరిత్రకు ఇక్కడి పరిస్థితుల కు సంబంధమే లేదన్నారు అజీజ్. దర్గాలో ప్రతి అంగుళం మారుస్తామని ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. రూ.2 కోట్లతో దర్గా అభివృద్ధి చేయబోతున్నామని.. దుర్గా పవిత్ర తన కాపాడుతూ దర్గాను సుందరంగా తీర్చిదిద్ది పర్యాటక కేంద్రంగా మారుస్తామన్నారు. భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఆరో ప్లాంట్ ను నిర్మిస్తామని.. చిన్నపిల్లల కొరకు ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేస్తామన్నారు.

# తెలంగాణలో చదివిన ఏపీ విద్యార్థులకు ఊరట.. ఇక నో టెన్షన్, హైకోర్టు కీలక ఆదేశాలు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఒక కీలకమైన తీర్పుని వెలువరించింది. పొరుగు రాష్ట్రాల్లో ఇంటర్ చదివిన విద్యార్థుల వైద్య విద్య ప్రవేశాల కౌన్సెలింగ్‌లో స్థానికులుగా పరిగణించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపింది. విద్యార్థుల దరఖాస్తులు తీసుకోవాలని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఆదేశాలు జారీ చేసింది. అసలు ఈ పిటిషన్ ఎందుకు వేశారు? దీని వెనుక ఉన్న కారణాలు ఏమిటి? హైకోర్టు దీనిపై ఎలా స్పందించింది? అనే విషయాలు తెలుసుకోవాలంటే పూర్తి కథనం చదవాల్సిందే.ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పొరుగు రాష్ట్రాల్లో చదివిన విద్యార్థులకు సంబంధించి కీలక ఆదేశాలు జారీ చేసింది. వైద్య విద్య ప్రవేశాల కౌన్సెలింగ్‌లో తమను ఆంధ్రప్రదేశ్ స్థానికులుగా గుర్తించాలని కోరుతూ కొందరు విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు. గుంటూరు జిల్లాకు చెందిన ఎస్కే కమరుద్దీన్, శ్రీకాకుళం జిల్లాకు చెందిన సనపల వెంకటరమణతో పాటు మరో 51 మంది %చీజుజు% అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విద్యార్థులు ఏపీలో చదివినా, ఇంటర్ బయట చదవటం వల్ల స్థానికత కోల్పోయారని పిటిషన్‌లో పేర్కొన్నారు.. ప్రభుత్వం జారీ చేసిన జీవోలను సవాల్



చేశారు.ఇంటర్మీడియట్ వేరే రాష్ట్రంలో చదివినప్పటికీ, NEET పరీక్ష రాసిన తమకు ఏపీలో అవకాశం ఇవ్వాలని వారు కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. పిటిషనర్లను స్థానికులుగా పరిగణించి వారి దరఖాస్తులు తీసుకోవాలని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌ను ఆదేశించింది. దీనిపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవిలతో కూడిన ధర్మాసనం తెలిపింది. లోకల్, నాన్ లోకల్ అంశాలపై లోతైన విచారణ చేస్తామని.. విచారణను వారం రోజులకు వాయిదా వేసింది.పిటిషన్ల తరఫున లాయర్లు కొత్రపాటి సుబ్బారావు, పీవీజీ ఉమేశ్‌చంద్ర వాదనలు వినిపించారు. పిటిషనర్లందరూ 1 నుంచి 10వ తరగతి వరకు ఏపీలోనే చదివారు. వారి పత్రాలన్నీ ఏపీకి చెందినవే. తల్లిదండ్రులు కూడా రాష్ట్రంలోనే నివాసం ఉంటున్నారు. ఇంటర్ మాత్రం వేరే రాష్ట్రంలో చదివారనే కారణంతో వారిని నాన్-లోకల్ అంటున్నారు. నీట్ పరీక్ష రాసే సమయానికి విద్యార్థులు వరుసగా నాలుగేళ్లు ఏపీలో చదివి ఉండాలి.. లేని పక్షంలో ఇక్కడ నివసించి ఉండాలని ప్రభుత్వం జీవోలు జారీ చేసింది. ఇది చట్టవిరుద్ధం.. వారిని లోకల్ అభ్యర్థులుగా పరిగణించాలి.. అందరికి వైద్య విద్య ప్రవేశాలకు అవకాశం ఇవ్వాలి' అని వాదనలు వినిపించారు. లోకల్, నాన్-లోకల్ అభ్యర్థులకు సంబంధించి.. వారిని గుర్తించడానికి ప్రభుత్వం జీవోలు జారీ చేసిందని ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం తరఫున లాయర్ టీవీ శ్రీదేవి కోర్టుకు తెలిపారు. దీనిపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని కోరారు.. దీంతో కోర్టు తదుపరి విచారణను వారానికి వాయిదా వేసింది.

# తెలంగాణలో మరో హైవే విస్తరణ.. 4 వరుసలుగా, త్వరలోనే..!



కరీంనగర్-జగిత్యాల జాతీయ రహదారి విస్తరణపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, నితిన్ గడ్కరీతో చర్చించారు. రూ. 2,151.35 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన నాలుగు వరుసల పనులకు టెండర్ ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. సంజయ్ రిక్వెస్ట్‌కు గడ్కరీ సానుకూలంగా స్పందించినట్లు తెలిసిందే. త్వరలోనే అందుకు సంబంధించిన పనులు ప్రారంభం కానున్నాయి. కాగా, ఈ రహదారి నిర్మాణంతో రైతుల వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సులభమవుతుంది, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి, ప్రమాదాలు తగ్గటంతో పాటు పర్యాటకం, భూముల ధరలు పెరుగుతాయి.తెలంగాణలో మరో హైవే విస్తరణ విషయంలో కీలక ముందడుగు పడింది. కరీంనగర్-జగిత్యాల జాతీయ రహదారి విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, కేంద్ర రోడ్డు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. సోమవారం ఢిల్లీలో గడ్కరీతో సమావేశమైన సంజయ్.. ఈ రహదారి పనులతో పాటు సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ మంజూరుపై చర్చించారు.కేంద్ర ప్రభుత్వం రూ. 2,151.35 కోట్ల అంచనాతో గత ఎన్నికల ముందు చేపట్టిన కరీంనగర్-జగిత్యాల రహదారి నాలుగు వరుసల విస్తరణ పనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియ ఇప్పటికీ ప్రారంభం కాలేదని బండి సంజయ్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణలో పలు రోడ్ల విస్తరణ పనులకు సంబంధించిన ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయని, దీన్ని దృష్టిలో పెట్టుకొని %జ=×ఖీ% నిధులను త్వరగా విడుదల చేయాలని కోరారు. రూ. 113 కోట్ల అంచనా వ్యయంతో కూడిన ప్రతిపాదనలను గడ్కరీకి అందజేశారు. ఈ నిధుల విడుదలపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని గడ్కరీ హామీ ఇచ్చినట్లు బండి సంజయ్ వెల్లడించారు.ఇక కరీంనగర్-జగిత్యాల జాతీయ రహదారి ప్రధానంగా కరీంనగర్, జగిత్యాల జిల్లాల గుండా వెళ్తుంది. కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి, గంగాధర, రామడుగు, జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్, ధర్మపురి, జగిత్యాల పట్టణాల మీదుగా ఈ రహదారి వెళ్తుంది. అయితే ప్రధానంగా ఈ రెండు జిల్లాల పరిధిలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలను కలుపుతుంది. ఈ రహదారి విస్తరణతో స్థానిక రైతులకు, ప్రజలకు అనేక ప్రయోజనాలు చేకూరనున్నాయి. నాలుగు వరుసల రహదారి నిర్మాణం వల్ల ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. కరీంనగర్-జగిత్యాల మధ్య దూరం తక్కువ సమయంలో చేరుకోవచ్చు.రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు, శీతల గిడ్డంగులకు, ప్రాసెసింగ్ యూనిట్లకు సులభంగా, వేగంగా తరలించే అవకాశం లభించనుంది. మెరుగైన రహదారి సౌకర్యాలు వాణిజ్యం, పరిశ్రమల అభివృద్ధికి దోహదపడతాయి. ఇది స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంచుతుంది. మెరుగైన మౌలిక సదుపాయాలతో ప్రమాదాల సంఖ్య తగ్గుతుంది, ప్రయాణం మరింత సురక్షితంగా మారుతుంది. ఈ మార్గంలో ఉన్న ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వంటి పుణ్యక్షేత్రాలకు, ఇతర పర్యాటక ప్రాంతాలకు చేరుకోవడం సులభతరం అవుతుంది, తద్వారా పర్యాటకం అభివృద్ధి చెందుతుంది. స్థానిక రైతుల భూముల ధరలు కూడా పెరగనున్నాయి.

## ఎమ్మెల్సీ కవిత సంచలన నిర్ణయం..



హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన నిర్ణయం తీసుకున్నారు. బీసీ బిల్లు సాధన మౌనదీక్షకు సిద్ధమయ్యారు. ఈ నెల 4, 5, 6 తేదీల్లో హైదరాబాద్‌లో 72 గంటల నిరాహార దీక్ష చేపట్టనున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ.. దేశానికి బీసీ బిల్లు ఎంత అవసరమో చాటిచెప్పేందుకు దీక్ష చేస్తున్నట్లు తెలిపారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.72 గంటల దీక్షకు ప్రభుత్వ అనుమతి కోరినట్టు తెలిపిన కవిత.. అనుమతి రాకపోతే ఎక్కడ కూర్చుంటే అక్కడే దీక్ష కొనసాగిస్తానని స్పష్టం చేశారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహ స్థాపన కోసం తాను చేపట్టిన దీక్షకు ప్రభుత్వం వెనక్కి తగ్గిందని గుర్తు చేశారు. బీసీ బిల్లు కోసం దేశవ్యాప్తంగా చైతన్యం అవసరమని, తాను చేపట్టనున్న దీక్ష ఒక మొదటి మెట్టు మాత్రమేనని కవిత స్పష్టం చేశారు. ఈ ఉద్యమం కొనసాగుతుందని, రాష్ట్రం మొత్తం దానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.తాము ఢిల్లీలో ధర్నాకు సిద్ధమవుతున్నప్పుడు మంత్రి పొన్నం ప్రభాకర్.. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ధర్నాకు రావాలి అని చెప్పడాన్ని తప్పుబట్టారు. ఇది సత్రం భోజనమా అని విరుచుకుపడ్డారు. అఖిలపక్షం పేరుతో ధర్నా నిర్వహించాలంటే రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అన్ని పార్టీలకు లేఖలు పంపించాలని డిమాండ్ చేశారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని వెల్లడించారు.రాష్ట్రానికి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా వారు రిజర్వేషన్ల అంశంలో ఏమీ చేయలేకపోతున్నారని మండిపడ్డారు. బీసీ సీఎం, బీసీ ప్రధాని అంటూ మాట్లాడే బీజేపీకి వాస్తవంగా బీసీలపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అంతే కాకుండా గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులపై చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతోందని ఆరోపించారు. తమిళనాడులో గవర్నర్ బిల్లుపై జాప్యం చేస్తే కోర్టుకు వెళ్లి తీర్పు తెచ్చుకున్నట్టు తెలిపారు.

## ఏపీలో మహిళలకు ఉచిత బస్సు అంత వరకే..! ఆర్టీసీ ఎండీ ప్రకటన..!



ఏపీలో కూటమి సర్కార్ గతంలో ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు సిద్ధమవుతోంది. ఆగస్టు 15 నుంచి ఈ సూపర్ సిక్స్ పథకం అమలు చేస్తామని ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రకటించారు. అయితే ఈ పథకం రాష్ట్రవ్యాప్తంగా అమలవుతుందా లేక కొత్త జిల్లాల పరిధిలోనే అమలు చేస్తారా లేక పాత జిల్లాల్ని పరిగణనలోకి తీసుకుంటారా అన్న ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు కీలక ప్రకటన చేసారు.రాష్ట్రంలో ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో అధికారులు కొత్త బస్సులు సమకూర్చుకుంటున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలకు కలిపి 1350 కొత్త బస్సులు ఇవ్వనున్నట్లు ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. ఇప్పటికే ఇందులో 700 మంజూరు మంజూరు కాగా.. మరో 600 బస్సులు సమకూర్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించారు.రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు కోసం ప్రస్తుతం ఉన్న మొత్తం 11 వేల బస్సుల్లో 74 శాతం బస్సులు కేటాయిస్తున్నట్లు ఆర్టీసీ ఎండీ తెలిపారు. మరోవైపు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కొత్త జిల్లాల వరకే ఇవ్వాలని అనుకున్నామని, అయితే దీన్ని ఉమ్మడి జిల్లాల పరిధిలోకి విస్తరించేందుకు కసరత్తు చేస్తున్నట్లు ఆర్టీసీ ఎండీ క్లారిటీ ఇచ్చారు. దీంతో ఆర్టీసీ ఉచిత బస్సు పథకం ఇప్పటివరకైతే కొత్త జిల్లాల వరకే అమలు కాబోతున్నట్లు ఆయన చెప్పకనే చెప్పేశారు.కూటమి సర్కార్ ఎన్నికల హామీ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణాలు చేసేందుకు మహిళలకు ఈ పథకం అమలు జరుగుతుందని వారు ఎదురుచూస్తున్నారు. అయితే దీన్ని జిల్లాల పరిధిలోనే అమలు చేస్తామని ఇప్పటికే మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అసెంబ్లీలో, సీఎం చంద్రబాబు శ్రీశైలంలో చెప్పేశారు. కానీ తాజాగా మంత్రి అచ్చెన్నాయుడు మాత్రం రాష్ట్రవ్యాప్తంగా దీన్ని అమలు చేస్తామని చేసిన ప్రకటన ప్రభుత్వంలో కలకలం రేపింది. ప్రభుత్వం అధికారికంగా క్లారిటీ ఇవ్వకపోవడం, మంత్రులు తలోరకంగా చేస్తున్న ప్రకటనలతో ఏర్పడిన గందరగోళం సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో దీంతో ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు దీనిపై క్లారిటీ ఇచ్చినట్లు తెలుస్తోంది.ఆర్టీసీ ఎండీ ప్రకటన బట్టి చూస్తుంటే ఆగస్టు 15 నుంచి ముందుగా కొత్త జిల్లాలతో ఉచిత బస్సు పథకం ప్రారంభించి అనంతరం దీన్ని పాత జిల్లాలకు విస్తరించబోతున్నట్లు తెలుస్తోంది. అయితే రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం అమలు చేస్తామని ప్రకటించి ఇప్పుడు మాట మారుస్తున్నారంటూ ఇప్పటికే విపక్షాలు విమర్శలు మొదలుపెట్టేశాయి. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన తెలంగాణ, కర్నాటక తరహాలో ఏపీలోనూ రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం అమలు చేయాల్సిందేనని పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మాత్రం కొత్త జిల్లాలకే ఈ పథకం పరిమితం చేస్తే మాత్రం విమర్శలు ఎదుర్కోక తప్పేలా లేదు.

## వాహనదారులకు అలర్ట్.. సర్వీస్ ఛార్జీలు పెంచిన రేవంత్ సర్కార్



హైదరాబాద్: తెలంగాణలో రవాణా శాఖ పలు సర్వీసు ఛార్జీలను సోమవారం నుంచి పెంచింది. ద్విచక్ర వాహనాల కొనుగోలుపై సర్వీసు ఛార్జి వాహనం విలువలో 0.5% పెంచగా... కార్లకు 0.1% అయింది. లెర్నర్ లైసెన్స్, డ్రైవింగ్ టెస్ట్ ఫీజులు రూ. 100 పెరిగాయి. హైపోథికేషన్ తొలగింపు ఛార్జి రూ. 650 నుంచి రూ. 1900కు, వాహన యాజమాన్య బదిలీ ఫీజు రూ. 935 నుంచి రూ. 1805కు పెరిగాయి. ఆర్సీ కాలపరిమితి పునరుద్ధరణ, ఫిట్‌నెస్ టెస్ట్ ఫీజులు కూడా పెరిగాయి. అయితే, రోడ్ టాక్స్, క్వార్టర్లీ టాక్స్‌లో మార్పులేదు.తెలంగాణలో వాహనదారులకు షాక్ తగిలింది. రవాణా శాఖ పలు రకాల సర్వీసు ఛార్జీలను భారీగా పెంచింది. ఈ కొత్త రుసుములు సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. ముఖ్యంగా వాహనాల రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్ టెస్ట్‌లు, లైసెన్సుల జారీ, హైపోథికేషన్ తొలగింపు వంటి సేవలపై ఛార్జీలు పెరిగాయి. ఈ పెంపుతో వాహనదారులపై ఆర్థిక భారం పడనుంది. వాహనాల కొనుగోలుపై సర్వీసు ఛార్జీలు ద్విచక్ర వాహనాలకు గతంలో స్థిరంగా రూ. 200 ఉండగా... ఇప్పుడు వాహనం విలువపై 0.5 శాతంకు పెరిగింది.రూ. 1 లక్ష విలువైన బైక్‌కు రూ. 500 చెల్లించాల్సి ఉంటుంది. రూ. 10 లక్షల బైక్‌కు రూ. 5,000 చెల్లించాల్సి ఉంటుంది. కార్లకు గతంలో స్థిరంగా రూ. 400 ఉన్న సర్వీసు ఛార్జి, ఇప్పుడు వాహనం విలువపై 0.1 శాతంకు పెరిగింది. లెర్నర్ లైసెన్స్ డ్రైవింగ్ టెస్ట్ సర్వీసు ఛార్జి రూ. 100 చొప్పున పెరిగింది. గతంలో రూ. 335 ఉన్న లెర్నర్ లైసెన్సు, డ్రైవింగ్ టెస్ట్ ఫీజు రూ. 440కి చేరింది. టూవీలర్, కారు లెర్నర్ లైసెన్స్ ఫీజు రూ. 450 నుంచి రూ. 585కి పెరిగింది. డ్రైవింగ్ టెస్ట్ (మొత్తం ఫీజు) గతంలో రూ. 1035 ఉండగా.. ఇప్పుడు రూ. 1135కి పెరిగింది. ఆటో రిక్షా డ్రైవింగ్ టెస్ట్ ఫీజు రూ. 800 నుంచి రూ. 900కి పెరిగింది. వాహనాల ఫిట్‌నెస్ పరీక్ష రుసుము రూ. 700 నుంచి రూ. 800కి పెరిగింది.హైపోథికేషన్ తొలగింపు ఛార్జీలు కూడా భారీగా పెంచారు. గతంలో రూ. 650గా ఉన్న ఈ ఛార్జి రూ. 1900కి పెరిగింది. వాహన యాజమాన్య బదిలీ ఫీజు రూ. 935 నుంచి రూ. 1805కి పెరిగింది. వాహనాల ఆర్సీల కాలపరిమితి పునరుద్ధరణ, నేషనల్ పర్మిట్ల ఫీజులు కూడా పెరిగినట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు. రోడ్ టాక్స్, క్వార్టర్లీ టాక్స్‌లలో మాత్రం ఎటువంటి మార్పులేదని రవాణా శాఖ స్పష్టం చేసింది. ఈ పెంపునకు సంబంధించిన పూర్తి వివరాలు రవాణా శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. ఈ ఛార్జీల పెంపు వాహనదారులపై గణనీయమైన ఆర్థిక ప్రభావాన్ని చూపనుంది.

## భూముల వేలానికి సిద్ధమైన ప్రభుత్వం.. అక్కడ ఎకరం రూ.104 కోట్లు..!

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో భూముల వేలానికి సిద్ధమవుతోంది. రాయదుర్గం, ఉస్మాన్‌సాగర్‌లో 66 ఎకరాల భూమిని టీజీఐఐసీ ద్వారా విక్రయించనున్నారు. రాయదుర్గంలోని ప్లాట్ల ధరలు ఎకరాకు రూ.104 కోట్లు పలికే అవకాశం ఉంది, ఇది కోకాపేట్ ధరలను అధిగమించేలా ఉంది. ఆగస్టు 12న టెండర్ అవార్డు ప్రకటిస్తారు. ఈ వేలం భాగ్యనగరంలో భూముల ధరలకు కొత్త రికార్డులు సృష్టించే అవకాశం ఉంది. తెలంగాణలో.. అందునా హైదరాబాద్‌లో భూముల వేలం అంటే.. ప్రతి ఒక్కరు ఆసక్తి కనబరుస్తారు. ముంబై, బెంగళూరు వంటి మెట్రో నగరాలకు పోటీగా భాగ్యనగరంలో భూముల ధరలు ఆకాశాన్ని తాకుతుంటాయి. గతంలో కోకాపేట్ భూముల వేలం తెలంగాణ చరిత్రలో సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది. ఈ ప్రాంతంలో ఎకరం ధర గరిష్ఠంగా 100 కోట్ల రూపాయలకు పైగానే పలికి.. ప్రతి ఒక్కరిని ఆశ్చర్యపరిచింది. ఇదిలా ఉంటే తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా భూముల వేలానికి రెడీ అవుతోంది. ఈ క్రమంలో ఓ ప్రాంతలో ఎకరా ధర గరిష్ఠంగా 104 కోట్ల రూపాయలు పలికి కోకాపేట్‌ను తలదన్నేందుకు రెడీ అవుతోందని సమాచారం. ఆ వివరాలు..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.. హైదరాబాద్ సిటీలోని పలుచోట్ల భూముల వేలానికి సిద్ధమవుతోంది. మొత్తం 66 ఎకరాల భూమిని తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీఐఐసీ) ద్వారా విక్రయించేందుకు రెడీ అవుతోంది. మొత్తం 17 ప్లాట్లను వేలం వేయాలని భావిస్తుండగా.. దీనిలో 4 ప్లాట్లు రాయదుర్గంలో, మరో 13 ప్లాట్లు ఉస్మాన్ సాగర్‌లో ఉన్నాయి. కొన్ని రోజుల క్రితమే టీజీఐఐసీ.. మొత్తం 66 ఎకరాల భూమి అమ్మకానికి రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్స్ పిలిచింది. ఈభూముల విక్రయానికి సంబంధించి టెండర్ దాఖలుకు ఆగస్టు 8 వరకు సమయం ఇచ్చిందే. నాలుగు రోజుల తర్వాత అనగా ఆగస్ట్ 12 న టెండర్ అవార్డు ఇవ్వనున్నారు.వేలం వేయడానికి నిర్ణయించిన రాయదుర్గం , ఉస్మాన్ సాగర్‌లోని పలు ప్లాట్ల మార్కెట్ ధరలను టీజీఐఐసీ ఖరారు చేసింది. ఈక్రమంలో రాయదుర్గంలోని 15ఏ/2 ప్లాట్‌కి అత్యధికంగా 71.60 కోట్ల రూపాయల మార్కెట్ ధర ఉన్నట్టు టీజీఐఐసీ వెల్లడించింది. అక్కడ కనీస ధరను (అప్‌సెట్ ప్రైస్) రూ. 50.10 కోట్లుగా టీజీఐఐసీ నిర్ధారించింది. ఇక్కడ మొత్తం 7. 67 ఎకరాలను వేలం వేయనున్నారు. దీంతోపాటు ఇదే రాయదుర్గంలోని ప్లాట్ 19 మార్కెట్ ధర రూ. 66.30 కోట్లు ఉండగా.. అప్‌సెట్ ప్రైస్‌ను రూ.44.30 కోట్లుగా నిర్ధారించింది. మొత్తం ఈ రెండు ప్రాంతాల్లో కలిపి 11 ఎకరాలను వేలం వేయాలని అధికారులు నిర్ణయించారు.ఇదిలా ఉంటే రాయదుర్గంలోని 14ఏ/1, 14బీ/1, ప్లాట్ల మార్కెట్ ధరను.. చదరపు గజానికి రూ.2,16,405 గా ప్రకటించారు. అంటే ఈ రెండు చోట్ల ఎకరం భూమి ధర గరిష్ఠంగా రూ.104.74 కోట్లు పలుకుతుందన్నమాట. ఈ 2 ప్లాట్ల అప్‌సెట్ ప్రైస్‌ను




చదరపు గజానికి రూ.1,51,484 అంటే ఎకరానికి రూ.73.32 కోట్లుగా అధికారులు నిర్ధారించారు. ఈ వేలంలో రాయదుర్గంలో 19. 67 ఎకరాలను విక్రయించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.వీటితో పాటుగా ఉస్మాన్ సాగర్ వద్ద ఉన్న 1 నుంచి 15 వరకు ప్లాట్లలో.. 8, 10 మినహా మిగతా ప్లాట్ల వేలానికి అధికారులు నిర్ణయించారు. ఇక్కడ మార్కెట్ ధర.. ప్లాట్‌ను బట్టి రూ.18.70 కోట్ల నుంచి రూ.25 కోట్లుగా నిర్ధారించారు. రాయదుర్గంలోని 14బీ/1, 14ఏ/1 ప్లాట్ల మార్కెట్ ధర కోకాపేట్‌ను మించిపోయేలా ఉందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మరి ఈ భూముల వేలం ఏలాంటి రికార్డులు క్రియేట్ చేస్తుందో చ్డూడాలి.

## భార్య పిల్లలను వదిలేసి ట్రాన్స్‌జెండర్‌తో వ్యక్తి సహజీవనం.. ఇలా తయారయ్యారేంట్రా..!




జగిత్యాల: జగిత్యాలలో విచిత్ర ఘటన చోటుచేసుకుంది. భార్యాపిల్లలను వదిలేసి ఓ వ్యక్తి ట్రాన్స్ జెండర్‌తో సహజీవనం చేస్తున్నాడు. భర్త ప్రవర్తనతో తీవ్ర మనస్థాపానికి గురైన భార్య ఆత్మహత్యాయత్నం చేసి, ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. బాధితురాలి కుటుంబీకులు వారిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని గదికి తాళం వేశారు. పోలీసులు వారిని స్టేషన్‌కు తరలించి, కౌన్సెలింగ్ ఇస్తున్నారు.జగిత్యాల జిల్లాలో ఓ విచిత్ర ఘటన చోటుచేసుకుంది. భార్యాపిల్లలను వదిలేసిన ఓ వ్యక్తి ట్రాన్స్ జెండర్‌తో సహజీవనం చేస్తున్నాడు. ఈ విషయం తెలుకుకున్న భార్య ఆత్మహత్యాయత్నం చేసింది. ప్రస్తుతం చావుతో పోరాడుతూ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటుంది. వివరాల్లోకి వెళితే.. జగిత్యాల జిల్లా పెంబట్ల గ్రామానికి చెందిన లాస్యకు 2014లో జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన బింగి రాజశేఖర్‌తో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు కూడా ఉన్నారు. అయితే, గత కొంతకాలంగా రాజశేఖర్ హైదరాబాద్‌కు చెందిన ట్రాన్స్ జెండర్ దీపుతో సన్నిహితంగా ఉంటున్నాడు. ఈ క్రమంలో భార్యను, పిల్లలను వదిలేసి దీపుతోనే సహజీవనం చేయడం మొదలుపెట్టాడు.భర్త ప్రవర్తనను జీర్ణించుకోలేక, తీవ్ర మనస్థాపానికి గురైన లాస్య ఆత్మహత్యాయత్నం చేసింది. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. భార్య ఆసుపత్రిలో ఉన్నా రాజశేఖర్ రాకపోవడంతో.. లాస్య కుటుంబీకులు రంగంలోకి దిగారు. జగిత్యాల పట్టణంలోనే ట్రాన్స్‌జెండర్ దీపుతో సహజీవనం చేస్తున్న రాజశేఖర్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని వారు ఉంటున్న గదికి తాళం వేశారు. అనంతరం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని రాజశేఖర్, దీపులను స్టేషన్‌కు తరలించారు. ప్రస్తుతం పోలీసులు వారికి కౌన్సెలింగ్ ఇస్తున్నట్లు సమాచారం.కాగా, నేటి సమాజంలో అక్రమ సంబంధాలు, వివాహేతర సంబంధాలు సర్వసాధారణమైపోయాయి. సోషల్ మీడియా వేదికలు కొత్త పరిచయాలు ఏర్పరుచుకుంటూ పచ్చని సంసారాలను కూల్చేసుకుంటున్నారు. ఇటీవల నల్గొండ పట్టణంలో ఓ తల్లి తన రెండేళ్ల కుమారుడిని బస్టాండ్‌లో వదిలేసి ప్రియుడితో వెళ్లిపోయింది. ఇన్‌స్టాలో పరిచయమైన వ్యక్తితో ప్రేమాయనం నడిపిన వివాహిత పిల్లాడిని బస్టాండ్ ఆవరణలో వదిలేసి ప్రియుడి బైక్‌పై పారిపోయింది. సీసీ పుటేజీ ఆధారంగా వారిని గుర్తించిన పోలీసులు.. పట్టుకొని కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం పిల్లాడిని తండ్రికి అప్పగించారు.

# After first week washout, Parliament set for fiery debate on Pahalgam attack, Operation Sindoor

The first week of disruption in Parliament's Monsoon session is set to give way to a fiery debate on the Pahalgam attack and Operation Sindoor from Monday as the ruling alliance and the Opposition prepare to lock horns over the two issues steeped in national security and foreign policy imperatives.The BJP-led ruling National Democratic Alliance and opposition parties are expected to field their top guns during the discussion in the Lok Sabha and the Rajya Sabha.Sources said Home Minister Amit Shah, Defence Minister Rajnath Singh, and External Affairs Minister S Jaishankar will be speaking on the issues amid indications that Prime Minister Narendra Modi may make an intervention to convey his government's "robust" stand against terrorism.Leaders of Opposition in Lok Sabha and Rajya Sabha, Rahul Gandhi and Mallikarjun Kharge, may lead the charge against the government along with Samajwadi Party's Akhilesh Yadav, besides a host of other members.After the first week of session ended up a virtual washout due to opposition protests on the Special Intensive Revision (SIR) of electoral rolls in Bihar and other issues, Parliamentary Affairs Minister Kiren Rijiju had said on July 25 that the Opposition has agreed to the start of a discussion on the Pahalgam attack and Operation Sindoor in the Lok Sabha on Monday and in the Rajya Sabha on Tuesday.The two sides have consented to a marathon 16-hour debate in each House, which invariably stretches longer in practice.Besides its battery of ministers and leaders like Anurag Thakur, Sudhanshu Trivedi and Nishikant Dubey, the ruling NDA is expected to field its members from the seven multi-party delegations that had travelled to over 30 world capitals to present India's case after Operation Sindoor.They include Shrikant Shinde of the Shiv Sena, Sanjay Jha of the JD(U) and Harish Balayogi of the TDP, among others.A big question mark is on whether Shashi Tharoor, who had led the delegation to the US among other countries, will be picked as a speaker by the Congress, as the seasoned Lok Sabha member's enthusiastic endorsement of the government's action following the terror attack has soured his ties with his party.Opposition parties have framed their public criticism of the government around alleged intelligence lapses behind the April 22 Pahalgam terror attack, which left 26 civilians killed, and US President Donald Trump's claims of mediating a ceasefire between India and Pakistan.Rahul Gandhi has repeatedly attacked the government's foreign policy, claiming India did not receive international support on Operation Sindoor and has cited Trump's frequent mediation claims to target the ruling alliance.

**The government has rejected Trump's claims.**

Modi, on his part, has lauded Operation Sindoor, which targeted terror sites in Pakistan-occupied Kashmir and Pakistan after the Pahalgam attack, for meeting 100 per cent of its objectives and proving the mettle of India's indigenous defence weapons and platforms.The BJP and its allies have highlighted the "new normal" Modi has drawn in fighting terrorism with his muscular response, including striking at terrorist sanctuaries deep inside Pakistan and putting in abeyance the Indus Waters Agreement.Both countries were engaged in a four-day conflict as Pakistan retaliated after India hit facilities housing terrorists with precise strikes. India has asserted that several air bases of the neighbouring country suffered serious damage, and that the two sides agreed to stop military actions after Pakistan reached out to it.Modi said India has drawn a "new normal" in its response to



Pakistan-linked terrorism, and it will not differentiate between terrorists and their sponsors.A bone of contention that persists between the government and the Opposition is the latter's demand for a discussion in Parliament over the ongoing Special Intensive Revision (SIR) of electoral rolls in Bihar by the Election Commission.A united opposition stalled Parliament in the first week primarily over this issue as it has claimed that the exercise is aimed at helping the BJP-led alliance in the poll-bound state, amid the EC's assertion that it is solely focused on ensuring that only eligible people cast their votes.Rijiju has said that every issue cannot be taken up for discussion in Parliament at once, and the government will take a call on the demand for debate on the SIR later in line with the rules.

# Covid vaccination had no effect on risk of heart attacks: Nadda tells Lok Sabha



Union Health Minister J P Nadda said on Friday Covid vaccination had no effect on the risk of heart attacks.In a written response to a question in Lok Sabha, he also clarified that data regarding heart attack cases is not maintained centrally.Heart attack cases are not notifiable and there is no central registry for these.The Indian Council of Medical Research (ICMR) has informed that in order to understand the reasons for heart attack, ICMR-National Institute of Epidemiology (ICMR-NIE) conducted a multi-centric matched case-control study in 25 hospitals across India.Cases were patients aged 18-45 years admitted in the study hospitals with newly diagnosed Acute Myocardial Infarction (AMI) between October 2021 and January 2023, Nadda said.Controls were patients aged 18-45 years admitted in the same hospital for other causes, matched for time of hospitalization.Information was collected regarding the various risk factorsSharing the key findings of the study (not yet published), Nadda said that hospitalization with AMI was associated with presence of any known co-morbidity, family history of thrombotic event and ever being smoker."Receipt of vaccination against COVID-19 had no effect on the risk of AMI. Even in those without any comorbidities, family history of thrombotic events and ever smoking was associated with increased risk of AMI," he said.He further informed that the ICMR in last two years has funded two centres of advanced research for research on cardiac disorders.The National Health Mission (NHM) provides technical and financial support to the states and Union territories under the National Programme for Prevention and Control of Non-Commun icable Diseases (NP-NCD), Nadda said.Cardiovascular disease is an integral part of NP-NCD. Under the programme, 770 district NCD clinics, 6410 community health centres NCD clinics and 233 cardiac care units have been set up.Further, a population-based initiative for prevention, control and screening for common NCDs including diabetes and hypertension has been rolled out in the country under NHM as a part of comprehensive primary health care.Under the initiative, people above 30 years of age are targeted for their screening, Nadda said.

# Don’t harass people during voter list revision

## Mamata tells officials, terms drive ‘political’

West Bengal Chief Minister Mamata Banerjee on Monday directed officials to ensure that people are not harassed during the electoral rolls revision and accused the BJP and EC of trying to remove genuine electors targeting Bengali-speaking migrants, minorities, OBCs, and the poor under the guise of voters' list cleansing.Addressing an administrative review meeting at Gitanjali Stadium in Bolpur in Birbhum district, Banerjee attacked the EC amid the growing controversy over the Special Intensive Revision (SIR) of electoral rolls, which is already underway in neighbouring Bihar where assembly elections are due this year.“The Election Commission takes over only after the poll dates are announced. Until then, and even after that, the administrative responsibility rests with the state. You are employees of the state government. Do not harass any individual needlessly,” Banerjee told booth-level officers (BLOs) present at the meeting.Urging officials to ensure that no long-time voter is arbitrarily removed from the rolls, she said, “Suppose a boy goes on a vacation for four days, will you remove his name? Is that fair? There are people who’ve been voters in this state for years. Just because someone is away for a few days doesn’t mean you strike off their names.The chief minister alleged that the ongoing exercise in Bihar, which she said could be replicated in West Bengal, is a “deliberate, politically motivated act” to exclude Bengali-speaking people and others deemed "undesirable".“Not just religious minorities, the poor and OBCs are being targeted by them (the BJP). We must stand by all persecuted Bengali migrants,” Banerjee said, announcing a state-run scheme to assist migrant workers from Bengal who have faced harassment in other states and have returned home.“The scheme must include pro-



visions to help them return safely, issue ration and job cards, and provide temporary shelters to those without a place to stay,” she said. “There’s no need to depend on agents or touts to get jobs outside the state. When they face abuse, these agents are nowhere to be found.Banerjee said the state would provide ration cards, Swasthya Sathi health cards, and 100-day jobs under the Karmashree programme to returnees.“If they have a place to stay, good. If not, we will set up camps for them,” she added.According to her, around 22 lakh people from Bengal are currently working in other states.“Bring them all back now,” she said, directing TMC Rajya Sabha MP Samirul Islam, who heads the state’s Migrant Worker Cell, to take charge of the repatriation effort.She also asked Chief Secretary Manoj Pant to coordinate the matter with Labour Minister Moloy Ghatak.She recalled how her government had brought back thousands of migrant workers at its own expense during the COVID-19 pandemic and provided them with food and work.“Back then, we stood by our people. Today, we are seeing our workers being branded as Bangladeshis and sent to detention camps. This cannot continue,” Banerjee asserted.Her comments came against the backdrop of allegations of widespread harassment and detention of Bengali-speaking migrants in BJP-ruled states like Gujarat, Haryana, Maharashtra, Odisha and Rajasthan, a development that has triggered political outrage and anxiety among families back home in Bengal.Meanwhile, the CM expressed dismay over the lack of communication from the bureaucracy regarding BLO training sessions being conducted in connection with the electoral rolls revision.“I was not informed about the training in Delhi. Around 1,000 state government officials from Bengal were sent there for training. Neither I nor the chief secretary was told anything. DMs must keep their eyes and ears open. We should have been informed. This is unacceptable,” she said, delivering a sharp reprimand to the senior officials present at the meeting.BLO training has also been underway in Kolkata, with a session held recently at Nazrul Mancha involving officials from over 100 blocks across Nadia, North and South 24 Parganas, and Murshidabad. While the Election Commission has not formally announced any SIR exercise in West Bengal yet, TMC is apprehensive that the state is likely to be included soon.Apart from the electoral roll issue, Banerjee also reviewed progress in various state-run welfare and development schemes during the administrative meeting.Under the “Aamar Para, Aamar Samadhan” (My Neighbourhood, My Solution) initiative, set to run for 60 days from August 2, local civic and security issues will be addressed by grassroots teams comprising police and panchayat functionaries.She also called for speedy implementation of the piped water scheme “Jalswapna”, noting that while 98.49 lakh households have benefited so far, the target is to cover 1.75 crore families.Claiming that the Centre has withheld funds for the scheme, Banerjee appealed to MPs and MLAs to contribute from their development funds.

# Alarming Trend: 200,000 people give up Indian citizenship!

It has become increasingly common for the Indian population to travel abroad for better employment and education of opportunities, and the trend is not likely to slowdown in the near future. In fact, we are witnessing alarming levels of Indians giving up their Indian citizenship.In 2024, 2,06,378 Indians gave up their Indian citizenship, according to the Ministry of External Affairs. Although slightly lower than the numbers in 2023 (2.16 lakh) and 2022 (2.25 lakh), this still shows a large number of people leaving Indian citizenship behind. From 2019 to 2024, over 10 lakh Indians have officially renou nced their citizenship.The main reason for this is that India does not allow dual citizenship. So, when Indians become citizens of another country like the U.S., Canada, Australia, the U.K., or Germany, they must legally give up their Indian passport. Many people are choosing to settle abroad for better jobs, education, and quality of life.To surrender Indian citizenship, people apply online. Their documents are checked, and if everything is fine, a renunciation certificate is issued within 60 days. Once citizenship is given up, they lose rights like voting or holding government jobs in India.However, many of them apply for OCI (Overseas Citizen of India) cards, which let them travel and stay in India without a visa. This growing trend highlights how global opportunities are pulling many Indians to settle abroad, even if it means giving up their official Indian identity.





# TCS Laying Off 12,000 Employees: What Does It Mean?




The largest IT export company in India, TCS, which is the short form for the legendary Tata consultancy services is set to do something beyond expectations in terms of layoffs. The company is reportedly laying of several thousands of people in order to comply with its global order and demand.Tata Consultancy Services (TCS), one of India's biggest IT companies, is planning to lay off around 12,000 employees. This decision is part of the company's cost-cutting strategy. By reducing its workforce, TCS is expected to save ?700 to ?800 crore every year.These savings are likely to boost the company's Profit After Tax (PAT) by about 2%. In the competitive IT industry, companies are under constant pressure to maintain profits and stay ahead. Cutting jobs is seen as a quick way to reduce expenses and improve financial performance.However, this move has a big impact on employees and their families. Losing a job can be a major setback, especially for those who have worked in the company for many years. While TCS gains financially, thousands of workers are left uncertain about their future.This situation shows a hard truth in the corporate world, where one person's loss becomes another's gain. TCS may show stronger numbers in the coming quarters, but the human cost behind those numbers cannot be ignored. The company has not yet shared details about which departments or regions will be most affected by the layoffs.

# How Palantir's AI Powers U.S. Immigration and National Security Operations





Palantir Technologies is a software company. It plays a big role in U.S. government operations. The company helps with some of the country's most important and sensitive tasks. Its software is used in areas like military intelligence and immigration enforcement. It has been quietly shaping decisions that affect millions of people.Palantir is not just another tech startup. It was founded in 2003. The company had early support from In-Q-Tel, which is the CIA's investment arm. Palantir made a name for itself by helping U.S. intelligence agencies make sense of large, complex data. The company created software platforms like Gotham, Foundry, Apollo, and AIP (Artificial Intelligence Platform). These platforms combine data from different sources. They help users spot patterns and make decisions quickly.One government analyst explained that Palantir does more than just analyze data. It turns data into actionable information.Palantir is used by U.S. Immigration and Customs Enforcement (ICE). Specifically, ICE's Homeland Security Investigations (HSI) unit uses Palantir's Investigative Case Management (ICM) system. This software helps track potential threats, criminal activities, and immigration violations. It combines data from social media, criminal records, visa applications, and travel history.It tracks relationships between people, addresses, employers, and organizations.It alerts agents about suspicious behavior or inconsistencies.However, Palantir is not used by USCIS, the agency that handles visa and green card applications. It also doesn't play a role in visa interviews at U.S. consulates. The software is mainly used for investigations and enforcement, not for processing benefits.There is no confirmed contract linking Palantir to Customs and Border Protection (CBP) at ports of entry. However, experts believe its tools may support intelligence-gathering and border security efforts. One former DHS consultant described Palantir's technology as a "digital crystal ball." This means officials can run "what if" scenarios before making decisions.Palantir's Artificial Intelligence Platform (AIP) is its latest product. It combines big data with large language models, the same technology used in tools like ChatGPT. AIP allows users to Ask natural language questions like, "Which H-1B employers are under federal scrutiny?"Simulate the results of actions, such as deportations or security alerts.Use AI assistants to generate reports, identify risks, and suggest next steps.This creates an AI-powered command center that is used by military leaders, hospital managers, and government agents.Palantir has attracted attention from civil rights groups. Organizations like the ACLU have raised concerns about the software. They worry that Palantir's tools could lead to mass surveillance and targeted profiling, especially in immigration matters. Palantir insists that its software is ethical. The company says it follows strict privacy controls and human oversight. However, as Palantir expands into industries like healthcare and finance, many wonder where the line between security and surveillance lies.alantir's stock (PLTR) has grown significantly in 2025. The company has crossed a -$100 billion valuation. It is increasingly used by U.S. and allied governments worldwide. Some experts see Palantir as "the next Raytheon of software." This means it is seen as a digital defense contractor for the next generation of warfare and intelligence.Palantir's software affects many parts of society. It touches border security, military defense, public health, and finance. However, most people don't even know about it. If you are applying for a visa, working in AI, or concerned about privacy, Palantir matters. In a world where data is powerful, Palantir could be the most powerful software company you have never heard of.

# US Visa Rules Changed: Here's What's Happening!




The United States immigration department has been constantly changing the rules and regulations regarding the issuance of new visa policies and they have brought in a new change now.Starting from September 2, 2025, most people applying for a U.S. non immigrant visa will need to go for an in-person interview. This includes almost everyone, even children under 14 and adults over 79, who earlier could often skip the interview.This is a major change. For the past few years, many people were allowed to get a visa without visiting the U.S. embassy. This was helpful during the COVID-19 pandemic. But now, the U.S. government has decided to bring back the interview rule for better security checks.However, some people can still get a visa without an interview. These include those applying for diplomatic visas (A-1, A-2, C-3), staff of international organizations (G-1 to G-4), and NATO employees. Very few exceptions will be made for age groups under 14 and over 79.If you are planning to apply for a U.S. visa after September 2, you should be ready for an interview. This change may also mean longer wait times for appointments and visa processing.It's a good idea to check the official U.S. embassy or consulate website in your country for the latest updates and booking details







# ఇంటికి వెళ్లాల్సిందేనా?.. ఇద్దరు కోచ్‌లపై బీసీసీఐ వేటు!



ఇంగ్లండ్ జట్టుతో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో టీమిండియా గెలుపొందే అవకాశాన్ని కోల్పోవడంతో జట్టు శిబిరంలో తీవ్ర చర్చలు మొదలయ్యాయి. మాంచెస్టర్‌లో జరిగిన నాలుగో టెస్టు డ్రాగా ముగియడంతో సిరీస్‌లో భారత్ 1-2తో వెనుకబడింది. శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించిన తొలి సిరీస్ ఇది. చివరి మ్యాచ్‌లో తప్పనిసరిగా గెలిస్తేనే సిరీస్‌ను సమం చేయగలిగే స్థితిలో టీమిండియా ఉంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ ఒక కీలకమైన నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం లీక్ అయింది.గతంలో కొన్ని నెలలుగా గౌతమ్ గంభీర్ భారత జట్టు ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత టెస్ట్ క్రికెట్‌లో జట్టు ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేదు. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా సిరీస్‌లలో పరాజయం పాలైన భారత్, ఇప్పుడు ఇంగ్లండ్ సిరీస్‌ను గెలుచుకునే అవకాశాన్ని కూడా చేజార్చుకుంది. ఈ వరుస వైఫల్యాల కారణంగా బీసీసీఐ ఉన్నతాధికారులు సహనం కోల్పోయినట్లు తెలుస్తోంది.'టెలిగ్రాఫ్' పత్రిక అందించిన సమాచారం ప్రకారం.. భారత జట్టు బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్, అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డోస్చేట్లను వారి పదవుల నుండి తొలగించాలని బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. ఇంగ్లండ్ సిరీస్ ముగిసిన వెంటనే దీనిపై ఒక సమగ్ర సమీక్ష నిర్వహించనున్నట్లు సమాచారం. సెప్టెంబర్‌లో జరగనున్న ఆసియా కప్ 2025కు సమయం తక్కువగా ఉన్నందున.. ఈ మార్పులు కొంత ఆలస్యం కావచ్చని తెలుస్తోంది. అయితే, అక్టోబర్‌లో వెస్టిండీస్‌తో జరగనున్న తదుపరి టెస్ట్ సిరీస్‌కు ముందే ఈ మార్పులు ఖచ్చితంగా జరుగుతాయని బలంగా భావిస్తున్నారు.ఇప్పటికే బ్యాటింగ్ కోచ్ అభిషేక్ నాయర్‌ను పదవి నుంచి తొలగించిన విషయం తెలిసిందే. అదే విధంగా మోర్నే మోర్కెల్, ర్యాన్ లను కూడా తొలగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. భారత జట్టులో ఆటగాళ్ల స్థాయిలో ఇప్పటికే అనేక మార్పులు జరుగుతున్న నేపథ్యంలో ప్రధాన కోచ్ పదవిలో ఎలాంటి మార్పులను బీసీసీఐ ప్రస్తుతానికి కోరుకోవడం లేదు. అందువల్ల గౌతమ్ గంభీర్ తన ప్రధాన కోచ్ పదవిలో కొనసాగుతారు.బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్ కొంతకాలంగా బీసీసీఐ నిఘాలో ఉన్నట్లు సమాచారం. ఇంగ్లండ్‌తో జరిగిన నాలుగో టెస్టులో కొత్త బంతితో కేవలం గంటకు 120 కిలోమీటర్ల వేగంతో మాత్రమే బౌలింగ్ చేసిన యువ బౌలర్ అన్షుల్ కంబోజ్‌ను ఆడించిన నిర్ణయం అతని పదవికి చిక్కులు తెచ్చి పెట్టింది. అంతర్జాతీయ స్థాయిలో టెస్ట్ మ్యాచ్‌లో అరంగేట్రం చేసే ఆటగాడి నుంచి ఇంత తక్కువ వేగం ఆశించదగినది కాదు.అంతేకాకుండా, ప్రపంచ స్థాయి స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను జట్టులోకి తీసుకోకపోవడం కూడా అనేక ప్రశ్నలను లేవనెత్తింది. ఈ విషయంపై బీసీసీఐ అధికారి ఒకరు మాట్లాడుతూ.. కోచ్‌లు ఎప్పుడూ జట్టు సమతుల్యత గురించి మాట్లాడుతుంటారు. కానీ, కుల్దీప్ యాదవ్ వంటి గొప్ప ఆటగాడిని పక్కన పెట్టడం భారత జట్టుకు తీవ్ర నష్టాన్ని కలిగించిందని వ్యాఖ్యానించారు. కుల్దీప్ స్పిన్ నైపుణ్యం ఇంగ్లండ్ పిచ్‌లపై మరింత ప్రభావం చూపే అవకాశం ఉన్నా, అతన్ని పక్కన పెట్టడం విమర్శలకు దారితీసింది.మోర్నే మోర్కెల్, ర్యాన్ టెన్ డోస్చేట్ ఇద్దరూ గతేడాది గౌతమ్ గంభీర్ ద్వారా అతని కోచింగ్ బృందానికి ఎంపిక చేయబడ్డారు ఆ సమయంలోనే బీసీసీఐలోని ఉన్నతాధికారులు వారి నియామకాన్ని వ్యతిరేకించారు. అయితే గంభీర్ పట్టుబట్టడంతో వారు టీమిండియా కోచింగ్ స్టాఫ్‌లో స్థానం పొందారు. ప్రస్తుతం భారత జట్టు వరుసగా టెస్టుల్లో పేలవమైన ప్రదర్శన కనబరుస్తున్నందున.. వారిని తొలగించడానికి బీసీసీఐ సిద్ధమవుతున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఇది భారత క్రికెట్‌లో తదుపరి కీలక మార్పులకు సంకేతం కావచ్చు.

# నేనే కెప్టెన్‌గా ఉంటే బెన్ స్టోక్స్ తిక్క కుదుర్చేవాడిని: అశ్విన్

ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్‌పై టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆదివారం ముగిసిన నాలుగో టెస్ట్ చివర్లో బెన్ స్టోక్స్ వ్యవహరించిన తీరుపై అశ్విన్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఈ ప్రవర్తన సరికాదని మండిపడ్డాడు. తానే టీమిండియా కెప్టెన్‌గా ఉండి ఉంటే బెన్ స్టోక్స్ తిక్క కుదుర్చేవాడినని తెలిపాడు. డ్రాకు అస్సలు ఒప్పుకోకపోయేవాడినని, ఆఖరి 15 ఓవర్లు కూడా ఆడించేవాడినని తెలిపాడు. ఈ మ్యాచ్‌లో వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా అసాధారణ ప్రదర్శనతో టీమిండియా ఓటమి నుంచి గట్టెక్కింది.అద్వితీయమైన బ్యాటింగ్‌తో రాణించిన జడేజా, సుందర్‌ల సెంచరీలను అడ్డుకోవాలనే దురుద్దేశంతో బెన్ స్టోక్స్ నిర్ణీత సమయం కన్నా ముందే డ్రాకు ప్రతిపాదించాడు. అయితే ఈ విజ్ఞప్తికి భారత ఆటగాళ్లు నిరాకరించారు. దాంతో సహనం కోల్పోయిన బెన్ స్టోక్స్.. భారత ఆటగాళ్లను అవమానపర్చేలా మాట్లాడాడు. హ్యారీ బ్రూక్, బెన్ డకెట్ బౌలింగ్‌లో సెంచరీలు చేస్తారా? అని హేళన చేశాడు.ఈ మాటలు స్టంప్ మైక్‌లో రికార్డ్ అయ్యాయి. ఇంత హేళన చేసినా.. సహనం కోల్పోని జడేజా.. డ్రా అనేది తమ చేతుల్లో లేదని చెప్పాడు. ఇద్దరు సెంచరీలు పూర్తి చేసుకున్న అనంతరం భారత్‌కు డ్రాకు అంగీకరించడంతో మ్యాచ్ ముగిసింది. అయితే జడేజాపై కోపంతో బెన్ స్టోక్స్ అతనికి షేక్ హ్యాండ్ ఇవ్వలేదు. అసహనం వ్యక్తం చేస్తూ షేక్ హ్యాండ్ ఇవ్వకుండా వెళ్లిపోయాడు. బెన్ స్టోక్స్ తీరుపై ఓ జర్నలిస్ట్‌తో మాట్లాడిన అశ్విన్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు.

# డ్రీమ్ రోల్ పై శృతి ఏమన్నారంటే

నటుడన్న తర్వాత ఎవరికైనా కెరీర్లో ఫలానా క్యారెక్టర్ చేయాలని, ఫలానా వారితో కలిసి నటించాలని ఉంటుంది. ఎప్పటికైనా తమ కెరీర్లో అలాంటి పాత్ర చేయాలని వారు కోరుకుంటారు. ఎప్పుడెప్పుడు ఆ డ్రీమ్ రోల్ లో నటిస్తామా అని ఎంతగానో ఎదురు కూడా చూస్తుంటారు. అయితే ఒక్కొక్కరికి ఒక్కో డ్రీమ్ రోల్ ఉంటుంది. తాజాగా శృతి హాసన్ తన డ్రీమ్ రోల్ గురించి వెల్లడించారు.

వరుస హిట్లతో లైమ్ లైట్‌లోకి..

గత కొన్నేళ్లుగా శృతి హాసన్ పెద్దగా లైమ్ లైట్ లో లేకపోయారు. కానీ ఎప్పుడైతే ఆమెకు వరుస హిట్లు పడ్డాయో అవి ఆమె కెరీర్ ను ఒక్కసారిగా మళ్లీ బిజీగా మార్చాయి. వీర సింహారెడ్డి, వాల్తేరు వీరయ్య, సలార్1 లాంటి సినిమాలతో భారీ హిట్లు అందుకున్న శృతి హాసన్ కు ఇప్పుడు తిరిగి భారీ ఆఫర్లొస్తున్నాయి. ప్రస్తుతం శృతి చేతిలో పలు క్రేజీ ప్రాజెక్టులున్నాయి.

మోస్ట్ ఛాలెంజింగ్ రోల్

లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రజనీకాంత్ హీరోగా తెరకెక్కిన యాక్షన్ డ్రామా కూలీ లో శృతి హాసన్ కీలక



పాత్ర లో నటించారు. ఆగస్ట్ 14న కూలీ సినిమా రిలీజ్ కానుండగా ఆ చిత్ర ప్రమోషన్స్ లో శృతి హాసన్ చాలా యాక్టివ్ గా పాల్గొంటున్నారు. ఇప్పటివరకు తాను కెరీర్ లో చేసిన ఛాలెంజింగ్ రోల్స్ లో కూలీ లోని పాత్ర కూడా ఒకటని వెల్లడించారు.

అది చిరకాల కోరిక


ఇదే సందర్భంగా తన డ్రీమ్ రోల్ గురించి కూడా శృతి వెల్లడించారు. ఏదైనా సినిమాలో తాను మ్యూజీషియన్ పాత్రలో నటించాలని ఉన్నట్టు ఆసక్తిని వెల్లడించారు. మ్యూజిషియన్ క్యారెక్టర్ లో నటించడం తన చిరకాల కోరిక అని శృతి తెలిపారు. అయితే శృతి హాసన్ మల్టీ టాలెంటెడ్ అనే విషయం తెలిసిందే. ఆమె కేవలం నటి మాత్రమే కాదు, సింగర్, మ్యూజీషియన్ కూడా. కమల్ హాసన్ నటించిన ఈనాడు సినిమాకు శృతి హాసన్ సంగీతం అందిస్తూ తన కెరీర్ ను స్టార్ట్ చేశారనే విషయం తెలిసిందే. తన మొదటి కెరీర్ ను సిల్వర్ స్క్రీన్ పై చూపించాలని శృతి ఎంతో ఉవ్విళ్లూరుతున్నారు. మరి శృతి కోరిక ఎప్పుడు నెరవేరుతుందో చూడాలి.

# చీరకట్టులో అనసూయ.. స్టన్నింగ్ స్టిల్స్!




టాలీవుడ్‌లో యాంకర్‌గా, నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న అనసూయ భరద్వాజ్ ఇప్పుడు మరోసారి తన ట్రెడిషనల్ లుక్స్‌తో ఎట్రాక్ట్ చేసింది. బ్లాక్ అండ్ గోల్డ్ కలర్ చీరకట్టులో అనసూయ పోస్ట్ చేసిన తాజా ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. మురారి చెప్పమ్మ పాటను బ్యాక్‌డ్రాప్ మ్యూజిక్‌గా ఎంచుకుని పోస్ట్ చేసిన ఈ ఫోటోలు ఆమె అందం, ఎమోషన్, క్లాస్‌ను బాగా చూపిస్తున్నాయి.వింటేజ్ అండ్ ట్రెడిషనల్ లుక్ మిక్స్ లో కనిపించే ఈ చీర అనసూయ అందాన్ని మరో లెవెల్‌కి తీసుకెళ్లింది. మినిమల్ మేకప్, జుమ్కాలు, గాజుల హంగు ఇవన్నీ ఆమె లుక్‌ని మరింత రిచ్‌గా మార్చాయి. ఎక్స్‌ప్రెషన్ నుంచి ఎలిగెన్స్ వరకూ, అనసూయ తన స్టన్నింగ్ స్టైలింగ్‌తో మరోసారి ప్రూవ్ చేసింది.అనసూయ కెరీర్ విషయానికి వస్తే, ఆమె మొదట టీవీ యాంకర్‌గా పాపులర్ అయినా, తర్వాత జబర్దస్త్ షోతో ఓ భారీ క్రేజ్ సంపాదించింది. ఆ తర్వాత సోగ్గాడే చిన్నినాయన, రంగస్థలం, పుష్ప వంటి సినిమాల్లో నటించి వెండితెరపైనా ప్రేక్షకులను మెప్పించింది. ముఖ్యంగా రంగస్థలంలో రంగమ్మత్త పాత్ర ద్వారా ఆమెకి వచ్చిన గుర్తింపు ఇప్పుడు కూడా చర్చలో ఉంటుంది.తాజాగా అనసూయ వెబ్‌సిరీస్‌లలో కూడా కనిపిస్తూ నటనకు విభిన్న రంగులు జోడిస్తోంది. ఆమె సెలెక్ట్ చేసుకునే పాత్రలు, సోషల్ మీడియాలో ఉండే యాక్టివ్ నేచర్, మరియు స్టైలిష్ ఫోటోషూట్లు ఆమెను కంటెంట్ క్రియేటర్లకు, ఫ్యాషన్ ఫాలోవర్లకు ఇన్‌స్పిరేషన్‌గా నిలుపుతున్నాయి. ఈ మధ్య కాలంలో వచ్చిన ఫోటోషూట్లు ప్రతి ఒక్కటీ ప్రత్యేకతను చూపించడంలో విజయవంతం అయ్యాయి. ఈ ట్రెడిషనల్ లుక్‌లో అనసూయ అందం మాత్రమే కాదు, ఆమె ఫోటోషూట్స్ కూడా స్పెషల్ గా నిలుస్తున్నాయి.

# ఘాటీ ఏదీ తేల్చడం లేదుగా!



కొన్ని సినిమాలు ఏ ముహూర్తాన మొదలవుతాయో కానీ అవి రిలీజవడానికి ఎన్నో ఆటంకాలు ఎదురవుతూ ఉంటాయి. చెప్పుకోలేని కారణాల వల్ల వాయిదాల మీద వాయిదాలు పడుతుంటాయి. అలాంటి కోవలోకే వస్తుంది టాలీవుడ్ లో తెరకెక్కుతున్న ఘాటీ సినిమా. టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క ప్రధాన పాత్రలో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో వస్తోన్న సినిమా ఘాటీ.వీరమల్లు సినిమా లేటవుతుందని ఆ ప్రాజెక్టు నుంచి బయటికొచ్చి మరీ క్రిష్ ఈ సినిమాను మొదలుపెట్టారు. మొదట్లో చాలా ఫాస్ట్ గానే షూటింగ్ ను కూడా చేశారు. కానీ తర్వాత్తర్వాత ఘాటీ లేటవుతూ వస్తోంది. ఇప్పటికే ఈ సినిమా రెండు సార్లు పోస్ట్‌పోన్ అయింది. ముందు ఏప్రిల్ 18న రిలీజ్ చేద్దామనుకున్నారు, ఆ తర్వాత జులై 11 అన్నారు. కానీ ఆ రెండు డేట్స్ లో ఘాటీ రాలేదు.ఎప్పటికప్పుడు ఘాటీ వాయిదా పడుతూనే ఉంది. ఏదో చెప్పాలి కాబట్టి పోస్ట్ ప్రొడక్షన్ వల్ల లేటవుతుందంటున్నారు కానీ ఎప్పుడో షూటింగ్ పూర్తి చేసుకున్న ఘాటీ ఇంకా పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి కాలేదంటే నమ్మశక్యంగా లేదు. అసలు సినిమా ఎందుకు వాయిదా పడుతుందనేది చిత్ర యూనిట్‌కే తెలియాలి. ఇదిలా ఉంటే రీసెంట్ గా ఘాటీ మూవీ సెప్టెంబర్ 5న రిలీజ్ అవుతుందని మొన్నటివరకు ప్రచారం జరిగింది. కానీ ఇప్పుడా సూచనలు కూడా కనిపించడం లేదు.ఇప్పుడదే డేట్ లో తేజ సజ్జ మిరాయ్ వస్తుంది కాబట్టి ఘాటీ రానట్టే. ఒకవేళ తేజ సజ్జ సినిమా ఏం పోటీలే అని వద్దామనుకుంటే ఇప్పటికే ప్రమోషన్స్ ను మొదలుపెట్టాల్సింది కానీ ఇంకా ఘాటీ నుంచి ఎలాంటి సౌండ్ లేదు. అటు డైరెక్టర్ క్రిష్ కానీ, ఇటు నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ కానీ, హీరోయిన్ అనుష్క కానీ ఈ సినిమా ఊసే ఎత్తకపోగా అసలెక్కడా బయట కనిపించడం కూడా మానేశారు. ఏదేమైనా రిలీజ్ డేట్ విషయంలో నిర్మాణ సంస్థ ఏదొక క్లారిటీ ఇస్తే బెటర్.ఇదిలా ఉంటే అనుష్క మాత్రం మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమా తర్వాత బయటెక్కడా కనిపించింది లేదు. ఆ సినిమాతో హిట్ అందుకున్నా సైలెంట్ గానే ఉన్నారు తప్పించి బయటకు ఎక్స్‌పోజ్ అవలేదు. తన గురించి, తన సినిమాల గురించి ఎన్ని వార్తలొస్తున్నా సరే అవేవీ పట్టించుకోకుండా అజ్ఞాతంలోనే ఉండిపోతున్నారు తప్పించి బయటకు మాత్రం రావడం లేదు.

# రాజుగాడి లవర్ అందాల జోరు చూశారా?



సందీప్ కిషన్ హీరోగా మంజుల ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందిన 'మనసుకు నచ్చింది' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ అమైరా దస్తూర్. మొదటి సినిమా కమర్షియల్‌గా నిరాశ పరచినా నటిగా మెప్పించింది. అందంతో ఆకట్టుకుంది. క్లాస్ పాత్రలకు బాగా సెట్ అవుతుందనే రివ్యూలు దక్కించుకుంది. మనసుకు నచ్చింది సినిమా తర్వాత అమైరాకు తెలుగులో పలు ఆఫర్లు వచ్చినప్పటికీ రాజ్ తరుణ్ హీరోగా నటించిన రాజు గాడు సినిమాలో నటించింది. ఆ సినిమా కూడా అమైరాకు కమర్షియల్‌గా నిరాశను మిగిల్చింది. దాంతో అమైరా దస్తూర్ తెలుగులో మళ్లీ నటించాలని అనుకోలేదని, హిందీ సినిమాలకు పరిమితం అయిందని తెలుస్తోంది.వరుసగా హిందీ సినిమాలు చేసిన అమైరా దస్తూర్ ఈ మధ్య కాలంలో తమిళ్, పంజాబీ సినిమాలను సైతం చేస్తుంది. గత ఏడాదిలో ఈమె నటించిన పంజాబీ సినిమా వచ్చింది. ప్రస్తుతం ఒకటి రెండు సినిమాలు చర్చల దశలో ఉన్నట్లు సమాచారం అందుతోంది. త్వరలోనే ఆ సినిమాల షూటింగ్స్ ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయట. అయితే 2025 లో అమైరా నుంచి సినిమాలు మాత్రం వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. కానీ రెగ్యులర్‌గా వార్తల్లో మాత్రం నిలుస్తూనే ఉంది. తాజాగా అమైరా దస్తూర్ సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచింది. ఆ ఫోటోలు వైరల్ అవుతున్న సమయంలోనే ప్రముఖ మ్యాగజైన్ కవర్ పేజ్ పై కనిపించి సందడి చేసింది.అందమైన అమైరా దస్తూర్, అంతకు మించిన అందమైన ఔట్ ఫిట్‌లో కనిపించింది. ట్రెడీషనల్ కమ్ స్కిన్ షో చేయడం ద్వారా ఈ కవర్ పేజ్ స్టిల్స్ లో అమైరా దస్తూర్ ఆకట్టుకుంది. అందమైన అమైరా దస్తూర్ ఈ కవర్ ఫోటోలో అంతకు మించి అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ చాలా మంది కామెంట్స్ చేస్తున్నారు. ఈ అమ్మడి అందాల జోరుకు చాలా మంది బేజారు అవుతున్నారు. ఇంత అందంగా ఉన్న అమైరా దస్తూర్ కి దక్కాల్సిన గుర్తింపు టాలీవుడ్‌లో దక్కలేదని, రావాల్సిన ఆఫర్లు సినిమా ఇండస్ట్రీ లో రావడం లేదని నెటిజన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందు ముందు అయినా అమైరా దస్తూర్ వరుసగా సినిమాల్లో నటించాలని అభిమానులు కోరుకుంటున్నారు.మహారాష్ట్రలోని ముంబైలో ఒక పార్శీ కుటుంబంలో జన్మించిన అమైరా దస్తూర్ యొక్క మాతృ భాష గుజరాతీ. ఈ అమ్మడు కమర్షియల్ యాడ్స్ లో మోడల్‌గా నటించడం ద్వారా కెరీర్‌ను ప్రారంభించింది. సినిమాల్లోనే కాకుండా బుల్లితెరపై కూడా ఈమె ఎంట్రీ ఇవ్వడం ద్వారా అక్కడ ఇక్కడ పాపులర్ కావాలని ప్రయత్నాలు చేసింది. సినిమాల్లో హీరోయిన్‌గానే కాకుండా స్పెషల్ అప్పియరెన్స్ ఇవ్వడంతో పాటు, ప్రత్యేక పాటల్లోనూ అమైరా నటించడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఈమె హాలీవుడ్ మూవీ కుంగ్ ఫూ యోగాలో కీలక పాత్రలో నటించడం ద్వారా విదేశీ ప్రేక్షకులకు చేరువ అయ్యే ప్రయత్నం చేసింది. కానీ అది వర్కౌట్ కాలేదు. తమిళ్ లో ధనుష్ తో కలిసి నటించినా ఆశించిన స్థాయిలో స్టార్‌డం దక్కలేదు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM